సాక్షి 24|7

సిద్దిపేట

శుక్రవారం 5-1-2018



మత్తులో బాల్యం

సంక్షేమ హాస్టళ్లలో మత్తు పదార్థాలు

- అలవాటు పడుతున్న 'ఆశ్రమ' విద్యార్థులు
- అదనపు బాధ్యతలతో స్థానికంగా ఉండని వార్డెన్లు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

జిల్లాలోని చేర్యాల ప్రాంతంలో సాంఘిక సంక్షేమ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థి మత్తు పదార్థాలకు బానిసై.. వైట్‌నర్, నెయిల్‌పాలిష్ రిమూవర్, ఇతర మత్తుగొలిపే పదార్థాలు పీల్చడం మొదలుపెట్టాడు. ఇది చూసి తోటి విద్యార్థులు ఆశ్చర్యానికి గురై.. ఆక ర్షితులయ్యారు. దీంతో గ్రామస్తులకు, హాస్టల్ వార్డెన్‌కు, ఆపై జిల్లా అధికారులకు తెలియడంతో సదరు విద్యార్థిని హాస్టల్ నుంచి ఇంటికి పంపించారు. ఈ వార్త దావానలంలా వ్యాపించడంతో జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

ప్రీ-మెట్రిక్ హాస్టల్స్

- బీసీ: 22, విద్యార్థులు 1,641
- ఎస్సీ: 26, విద్యార్థులు 1,932
- ఎస్టీ: 1, విద్యార్థులు 65

పోస్ట్-మెట్రిక్ హాస్టల్స్

- బీసీ: 8, విద్యార్థులు 625
- ఎస్సీ: 5, విద్యార్థులు 431
- ఎస్టీ 3, విద్యార్థులు 260

బతుకియ్యండి


పిట్టలవాడలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు


తుమ్మల నర్సమ్మ

తొగుట(దుబ్బాక): ఈమె పేరు తుమ్మల నర్సమ్మ. తొగుట మండలం గోవర్ధనగిరి మధిర చిన్న ముత్యంపేట (పిట్టలవాడ) గ్రామం. తనతో పాటు సుమారు 80 కుటుంబాలు గతంలో అటవీ ప్రాంతం లో పూరిగుడిసెల్లో ఉండేవి. వారంతా నిత్యం అడవిలో పిట్టలు పట్టి పట్టణాల్లో విక్రయించేవారు. ఇదే వారికి జీవనాధారం. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లతో వీరికి ఓ స్థిర నివాసం ఏర్పడింది. అయితే, వారికి జీవనాధారం మాత్రం ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే ఉంది. గతంలో పిట్టలు అమ్ము కొని బతికేవాళ్లమని.. ఇప్పుడు పిట్టలు పడితే ప్రభుత్వం కేసులు పెడుతోందని నర్సమ్మ చెబుతోంది. ఇలాగైతే తాము ఎట్లా బతికేదని ఆమె ప్రశ్నిస్తోంది. ప్రభుత్వమే మా పిట్టలోళ్ల మీద దయ ఉంచి వ్యవసాయం చేసుకునేందుకు జాగ చూపించాలని, బతికేందుకు దారి చూపించాలని ఆమె వేడుకుంటోంది.

8-9లో ▶



యాతన

- యాసంగిలో ఇతర పంటల వైపు దృష్టి
- నిరుటి కంటే ఈసారి తగ్గుముఖం
- అడుగంటిన భూగర్భజలాలతో వెనకడుగు
- ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల మొగ్గు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): నిరుడు యాసంగి సాగు కంటే.. ఈ యేడు యాసంగి సాగు చాలా వరకు తగ్గింది. ఈ యాసంగిలో రైతులు వరి నాట్లు చాలా ఆలస్యంగా ప్రారంభించారు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. ఈ సంవత్సరం ఖరీఫ్ పంట కాలం కొంచెం వెనక్కిపోవడం వల్ల పంట కోసే దశ ఆలస్యమై రైతన్నలు రబీపై ఆసక్తి చూపించలేదు. గత సంవత్సరం యాసంగిలో సాగు చేసిన పంటలో దాదాపు 50 వేల ఎకరాల్లో ఈ యాసంగి సాగు విస్తీర్ణం తగ్గింది. 2016-2017, 2017-2018 యాసంగిలో సాగు విస్తీర్ణం ఒకసారి పరిశీలిస్తే.. ప్రతి పంట సాగులో వ్యత్యాసం కనబడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు కూరగాయలు తదితర పంటల వైపునకు రైతులు దృష్టి సారించేలా ప్రచారం చేసింది. దీంతో రైతులు ఆరు నెలల వ్యవసాయ సాగు కన్నా రెండు

- మిగతా 2లో ▶

యాసంగిలో సాగు తగ్గింది..



నిరుడి కంటే ఈ సంవత్సరం యాసంగి సాగు తగ్గింది. రైతులు ఈ యాసంగిలో ఆరుతడి పంటల వైపునకు మొగ్గు చూపారు. ఈ సంవత్సరం వర్షాలు సరిగ్గా కురవకపోవడంతో నీటి సమస్య తలెత్తుతుందని రైతులు సాగుకు వెనుకడుగు వేశారు. యాసంగి సాగు చెసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద తమ పేర్లు నమోదు చేసుకుని, బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- శ్రవణ్‌కుమార్, జిల్లా వ్యవసాయశాఖాధికారి

హద్దులు మాయం

- లెక్క తేలని అటవీ భూములు 790 ఎకరాలు
- రికార్డుల ప్రక్షాళనలో వెలుగు చూసిన అక్రమాలు
- కేశ్వాపూర్‌లో రూ.2 కోట్ల భూమి కబ్జా..?

వివరాలు 11లో ▶



వసతులు అంతంతే..!

- కొండపోచమ్మ జాతర సమీపిస్తున్నా.. పూర్తికాని అభివృద్ధి పనులు
- ఎంపీ హామీలను పట్టించుకోని అధికారులు

16 లో



సమాచారం

మార్చి 7 నుంచి నాచగిరీశుని బ్రహ్మోత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ యాదగిరి

వర్గల్(గజ్వేల్): జిల్లాలో ప్రసిద్ధ నాచారం గుట్ట శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రంలో మార్చి 7వ తేదీ నుంచి 18 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ కొట్టాల యాదగిరి తెలిపారు. గురువారం ఆయన అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు. ఉత్సవాల సందర్భంగా మంచినీటి వసతి, చలువ పందిళ్లు, విద్యుత్ దీపాలంకరణ, వాల్‌పోస్టర్ల ముద్రణ, స్వాగత తోరణాలు, శానిటేషన్, రంగులు, అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. శిథిలావస్థకు చేరిన పాత సత్రాలను కూల్చివేయాలని తీర్మానించారు. 2018–19 ఆర్థిక సంవత్సరంలో వేతనాలు, ఉత్సవాలు, శానిటేషన్ తదితర నిర్వహణ వ్యయం కోసం బడ్జెట్ ప్రతిపాదన, 2017–18 సప్లిమెంటరీ బడ్జెట్ ప్రతిపాదన, సిబ్బంది అటెండెన్స్‌కు బయోమెట్రిక్ మిషన్ ఏర్పాటును తీర్మానించారు. సమావేశంలో ఈఓ సుధాకర్ రెడ్డి, ధర్మకర్తలు రాములుగౌడ్, చంద్రారెడ్డి, విఠల్, రాజనర్సింగరావు, ఎమ్.వెంకటేశం, కె.వెంకటేశం, పాండురంగారావు, జహంగీర్ యాదవ్, కృష్ణమాచార్యులు, ఆలయ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రంగాచారి, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్సీ అభ్యర్థులకు టీఆర్టీ కోచింగ్

సిద్దిపేటటౌన్: టీఆర్టీ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులకు సిద్దిపేట ఎస్సీ స్టడీ సర్కిల్‌లో నేటి(శుక్రవారం) నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి చరణ్‌దాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థుల నుంచి 71 దరఖాస్తులు అందాయన్నారు. వీరికి 60 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్స్, రెండు పాస్‌పోర్ట్ ఫొటోలతో సర్టిఫికెట్ వెరిఫికేషన్, కోచింగ్ తరగతుల కోసం సిద్దిపేటలోని సహాయ సంక్షేమ అధికారి కార్యాలయంలో(హెచ్‌పీ గ్యాస్ ఆఫీస్ ముందు, గాంధీనగర్) హాజరుకావాలని కోరారు.

నేడు మహిళా సదస్సు

సిద్దిపేటఎడ్యుకేషన్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి యాదగిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభంకానున్న ఈ సదస్సుకు డీఈఓ విజయలక్ష్మి, జాతీయ మహిళా ఉపాధ్యాయుల ఫోరం ఉపాధ్యక్షురాలు సంయుక్త హాజరవుతారని తెలిపారు.

మత్తులో బాల్యం

సాక్షి, సిద్దిపేట: తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోంది. ఈక్రమంలో దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యంతో భోజనంతో పాటు మెనూలో మార్పులు చేసి.. కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నేలా సంక్షేమ హాస్టల్స్‌కు నిధులు విడుదల చేస్తున్నారు. అయితే, ఇవి విద్యార్థులకు అందించడం, వారి ప్రవర్తను పసిగట్టడం, మంచిమార్గంలో పయనించేలా మోటివేట్ చేయడంలో అధికారులు విఫలమయ్యారు. జిల్లావ్యాప్తంగా 22 బీసీ ప్రీమెట్రిక్ హాస్టల్స్‌లో 1,641 మంది, 26 ఎస్సీ హాస్టల్స్‌లో 1,932 మంది, ఒక ఎస్టీ హాస్టల్స్‌లో 65 మంది విద్యార్థులు ఉన్నారు. అదే విధంగా పోస్టు మెట్రిక్ హాస్టల్స్‌లో 8 బీసీ హాస్టళ్లలో 625 మంది, 5 ఎస్సీ హాస్టల్స్‌లో 431 మంది, మూడు ఎస్టీ హాస్టల్స్‌లో 260 మంది విద్యార్థులు ఆశ్రయం పొందుతూ చదువుకుంటున్నారు. ఆయా హాస్టల్స్‌లో విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించడం, రోజు చదివించడం, పరిశుభ్రత, బయటకు వెళ్లకుండా చూసేందుకు వార్డెన్స్, వాచ్‌మన్లు, ఇతరసిబ్బంది ఉండాలి. కానీ, జిల్లాలో బీసీ హాస్టళ్లలో 30 వార్డెన్లకు గాను 19 మంది పనిచేస్తుండగా.. మరో 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే విధంగా ఎస్సీ హాస్టల్స్‌లో 31 మందికి గాను 27 మంది వార్డెన్లు ఉండగా.. మరో మూడు ఖాళీలు ఉన్నాయి. 4 ఎస్టీ హాస్టల్స్‌లో ఇద్దరు వార్డెన్లు పనిచేస్తుండగా.. మరో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా వార్డెన్లపై పర్యవేక్షణకు ఏఎస్‌డబ్ల్యూలు బీసీ సంక్షేమంలో ఇద్దరికి ఒకరు, ఎస్సీలో ఇద్దరు, ఎస్టీలో ఒక్కరు కూడా లేరు. దీంతో హాస్టల్స్ పర్యవేక్షణ చేసేవారు కరువయ్యారు. ఇక జిల్లా అధికారి కార్పొరేషన్ రుణాలు, ఇతర పనులతో బిజీబిజీ ఉంటూ.. హాస్టల్స్ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

ఇదిలా ఉండగా, అదనపు బాధ్యతలు అప్పగించడంతో వార్డెన్లు హాస్టల్స్‌లో ఉండకపోవడంతో విద్యార్థులకు హద్దు, అదుపు లేకుండాపోయింది. దీంతో హాస్టల్ గదులకు మత్తు పదార్థాలు, మద్యం, సిగరెట్లు తీసుకొస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. అవే విధంగా హాస్టల్ విద్యార్థులు రాత్రిళ్లు బయటకు రావడం, రోడ్లపై సంచరించడం, సినిమాలకు వెళ్లడం చేస్తున్నారు.

తల్లిదండ్రుల్లో ఆందోళన

జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్‌లో చదివే విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారనే ప్రచారం జరుగుతుండటంతో వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మరో 50 రోజుల్లో పదో తరగతి పరీక్షలు ఉన్నాయి. ఈక్రమంలో ఉత్తీర్ణతలో జిల్లాను ముందు వరుసలో ఉంచాలని రాష్ట్ర భారీనీటిపారుదల, మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్ వెంకట్రామిరెడ్డి ఇటీవల ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. రెగ్యులర్ విద్యార్థులకన్నా హాస్టల్స్‌లో చదివే వారు వెనుకబడి ఉన్నారని, వార్డెన్లు స్థానికంగా ఉండటం లేదని బెజ్జంకి ఎంఈఓతో పాటు ప్రధానోపాధ్యాయులు.. మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఆలోచనతో కలెక్టర్ నియమించిన ప్రత్యేకాధికారులుల్లో పలువురు హాస్టల్స్‌ను పర్యవేక్షించిన సందర్భాల్లో అక్కడ వార్డెన్లు లేని విషయాన్ని గుర్తించారని చెప్పారు. ఫలితంగా విద్యార్థులు క్రమశిక్షణతో లేరని వారు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సంక్షేమ హాస్టల్స్‌పై పర్యవేక్షణ పెంచడంతో పాటు తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని వారు కోరుతున్నారు.

పర్యవేక్షణ పెంచాం

చేర్యాల ప్రాంతంలో హాస్టల్ విద్యార్థి మత్తుమందుకు బానిసైన విషయం తెలిసింది. హాస్టల్‌లో ఫెవికాల్, వైటనర్, ఇతర పదార్థాలను గుర్తించాం. విద్యార్థిని తన తల్లిదండ్రులకు అప్పగించాం. హాస్టల్స్‌లో పర్యవేక్షణ పెంచాం. మత్తు పదార్థాలకు బానిస కావద్దని మెడికల్ సిబ్బందితో కౌన్సిలింగ్ ఇస్తున్నాం. – రాంరెడ్డి, బీసీ సంక్షేమశాఖ అధికారి

యాతన

▶మొదటిపేజీ తరువాయి

నెలల్లో పంట చేతికొచ్చే కూరగాయలు, ఇతర శనగ తదితర పంటల వైపునకు మొగ్గు చుపారు. ఈ యాసంగిలో వరి నాట్లు ఆలస్యం కావడంతో పంట చేతికొచ్చే సమాయనికి అంటే మార్చి, ఏప్రిల్ నెలలో గాలులతో కూడిన వడగళ్ల వర్షం పడుతుందన్న భయంతో కూడా రైతులు వెనుకంజ వేస్తున్నారు.

తగ్గుతున్న భూగర్భజలాలు..

జిల్లాలో భూగర్భజలాలు పడిపోతున్నాయి. జిల్లాలోని 22 మండలాల పరిధిలో నవంబర్‌లో భూగర్భజల వనరులశాఖ అధికారులు 48 గ్రామాల్లో తీసిన షాంపిల్స్ ప్రకారం నిరుటికన్నా ఒక్క కొండపాక, ములుగు ప్రాంతాల్లో మినహా.. మిగిలిన అన్ని ప్రాంతాల్లో భూగర్భజలాలు తగ్గాయి. ఇందులో ప్రధానంగా అత్యధికంగా ములుగు మండల కేంద్రంలో 32.22 మీటర్ల లోతులో జలాలు ఉండగా.. అత్యల్పంగా మద్దూరు మండలం బిక్కల్ గ్రామంలో 1.68 మీటర్ల లోతులో ఉన్నాయి.

జిల్లా నీటి వనరుల వినియోగం..

నూటికి నూరు శాతం నీటిని తోడేస్తున్న ప్రాంతాలు 26 ఉండగా.. 85 నుంచి 100 శాతం నీటిని తోడేస్తున్న ప్రాంతాలు ఒకటి, 70 శాతం నుంచి 85 శాతం లోపు ఉన్న ప్రాంతాలు 7 ఉన్నాయి.. సేఫ్ ప్రాంతాలు 15 ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. అయితే డిసెంబర్ మొదటి వారం నుంచి రబీ సాగు ముమ్మరం కావడంతో నీటిని అత్యధికంగా తోడేస్తున్నారు. దీంతో గడిచిన 20 రోజుల వ్యవధిలోనే 3 నుంచి 5 మీటర్ల మేరకు భూగర్భజలాలు తగ్గాయని అధికారులు చెబుతున్నారు.

ప్రత్యామ్నాయం వైపు మొగ్గు..

యాసంగి వరి సాగుకు కాలం కాలిసి రాకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారిస్తున్నారు. ఖరీఫ్‌లో వరికి దోమపోటు, పత్తికి గులాబి తెగులు రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. యాసంగి సాగైనా అక్కరకు వస్తుందని ఆశించిన రైతులకు భూగర్భజలాల తగ్గదల ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు నిరవధికంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంతో పెద్ద బోర్లు పొద్దంతా పోస్తుండగా.. చిన్న సన్నకారు రైతుల బోర్లు నిలువునా ఎండిపోతున్నాయి. దీంతో వరి, ఇతర నీరు అధికంగా అవసరమైన పంటలకు బదులు ఇతర పంటలు వేయాలా..? బీడుగా ఉంచాలా.. అని తర్జన భర్జన పడుతున్నారు. దీంతో గతేడాది రబీ సాగు కన్నా ఈ సారి సుమారు 50 వేల ఎకరాల్లో సాగు తగ్గింది.

పంట రకం	2016-17 (ఎకరాల్లో)	2017-18 (ఎకరాల్లో)
వరి	1,11,836	85,951
మొక్కజొన్న	30,506	12,022
శనగ పంట	12,071	11,130
వేరుశనగ	3,581	3,173
పొద్దుతిరుగుడు	7,457	4,783
ఆముదం	61	324
మొత్తం	1,66,312	1,17,382

అక్రమ వెంచర్ల తొలగింపు



అక్రమ వెంచర్‌ను తొలగిస్తున్న అధికారులు

సిద్దిపేటఅర్బన్: మండలంలోని ఎన్సాన్‌పల్లి శివారులో వెలసిన అక్రమ వెంచర్లను గురువారం పంచాయతీ అధికారులు తొలగించారు. గ్రామ శివారులో 161, 162 సర్వే నంబర్‌లో సుమారు 15 ఎకరాల్లో అక్రమ వెంచర్లు ఉన్నట్లు పలుమార్లు గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎట్టకేలకు స్పందించిన అధికారులు ఈఓపీఆర్డీ వేదవతి ఆధ్వర్యంలో వెంచర్లలోని కడీలను తొలగించారు. అనంతరం కడీలను పంచాయతీ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా వెంచర్లు వేస్తే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జీవన్, రమాదేవి, రాజేందర్, రవికాంత్, బాలాజీ తదితరులున్నారు.

జిల్లా 'ప్రొహిబిషన్' సిబ్బందికి అవార్డులు



అవార్డుగ్రహీతలతో అకున్ సబర్వాల్

సిద్దిపేటటౌన్: గుడుంబా రహిత జిల్లాగా మార్చడంలో విశేష కృషి చేసిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బందికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ గురువారం తన కార్యాలయంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. చేర్యాల, హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, తండాల్లో విస్తృతంగా దాడులు చేసిన ముగ్గురు సిబ్బందికి అవార్డులు దక్కాయి. ప్రశంసాపత్రాలు అందుకున్నవారిలో జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్సై మాధవరెడ్డి, హుస్నాబాద్ హెడ్ కానిస్టేబుల్ ముకుందరెడ్డి, చేర్యాలకు చెందిన కానిస్టేబుల్ విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు. వీరిని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్‌రెడ్డి అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



డీఐఈఓ డాక్టర్ నర్సింలు

సిద్దిపేట ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి(డీఐఈఓ) డాక్టర్ నర్సింలు ప్రిన్సిపాల్స్‌కు సూచించారు. గురువారం స్థానిక డీఐఈఓ కార్యాలయంలో చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుతం రెండు నెలలు వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలన్నారు. అన్ని కళాశాలల్లో ప్రాక్టికల్స్ పూర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పరకాల వెంకటరెడ్డి, జీజేఎల్‌ఏ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎడబోయిన సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నబాలకిషన్, కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిన్నబోయిన కనకచంద్రం, చేర్యాల కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి, కరుణ, లెక్చరర్లు పరశురాం, రవి తదితరులు ఉన్నారు.

అప్పుల భారంతో..
మనస్తాపానికి గురై రైతు ఆత్మహత్య

వెల్దుర్తి(తూప్రాన్): తనకున్న వ్యవసాయ భూమిలో బోరుబావులు తవ్వినా.. చుక్కనీరు రాలేదు. చేసిన అప్పులు ఎలా తీరుతాయోనని మనస్తాపానికి గురైన ఓ రైతు ఇంట్లో ఉరేసుకుని తనువు చాలించిన సంఘటన మండలంలోని కొప్పులపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. రైతు ఆత్మహత్యతో తల్లి, భార్య, పిల్లలు అనాథలయ్యారు. బాలింత అయిన భార్య, 23 రోజుల పసికందు రోదనలను చూసిన వారు కంటతడి పెట్టారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన పాంబండ పరశురాములు(33) తన రెండు ఎకరాల్లో నాలుగు బోరుబావులు తవ్వించారు. అందులో ఆశించిన మేర నీరు రాలేదు. రెండేళ్ల క్రితం ఎకరం పొలం అమ్మి అప్పులు తీర్చారు. ఉన్న ఎకరంలో ఈ ఏడాది రెండు బోర్లు తవ్వించారు. అందులో చుక్కనీరు రాక పోవడంతో అప్పులు ఎలా తీరుతాయోనని మనస్తాపానికి గురై బుధవారం రాత్రి కుటుంబ సభ్యులు నిద్రలో ఉండగా.. ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మొదటి భార్య భాగ్యమ్మ ఏడాదిన్నర క్రితం మృతి చెందింది. వీరికి ఏడేళ్ల కూతురు సౌమ్య, ఐదేళ్ల కుమారుడు అనిల్ ఉన్నారు. మరో పెళ్లి చేసుకున్నాడు. భార్య రజిత ఇటీవలే ఓ పాపకు జన్మనిచ్చింది. రెండు రోజుల క్రితమే పాపకు బారసాల నిర్వహించారు. ప్రస్తుతం పాప గౌతమి 23 రోజుల పసికందు. భార్య ఫిర్యాదుతో ఏఎస్ఐ కిషన్‌నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


కుమిలిపోతున్న పిల్లలు, తల్లి, భార్య


పరశురాములు మృతదేహం

కుంట శిఖంలో మట్టితీత

ఇటుక బట్టీల పేరుతో తవ్వకాలు


జమ్మికుంట నుంచి మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని లద్నూర్ గ్రామంలో గల జమ్మికుంట కుంట శిఖంలో ఇటుక బట్టీల కోసం రెండు రోజులుగా అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామస్తుల కథనం ప్రకారం... మండలంలోని లద్నూర్ గ్రామంలో గల జమ్మికుంట కుంట శిఖంలో ఎలాంటి అనుమతులు లేకుండా స్థానిక ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతో కొందరు మట్టిని తవ్వి తరలిస్తున్నారు. ఈ విషయం రెవెన్యూ అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం విస్మయానికి గురి చేస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఇష్టారాజ్యంగా కుంటలో మట్టి తీసి గుంతలు చేస్తున్నారు. తుమ్మ చెట్లు కూలే విధంగా గుంతలు తవ్వుతున్నా వారిపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ శైలజను వివరణ కోరగా 'దొంగతనంగా మట్టిని కొట్టుకుంటారు. తరువాత చాలాన్ కట్టించుకుంటాములే..' అని తెలిపారు.

చోరీ సొత్తు రికవరీ

- 7 తులాల బంగారం, 30 తులాల వెండి స్వాధీనం
- నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఏసీపీ మహేందర్


నిందితులను చూపుతున్న పోలీసులు

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల సర్కిల్ పరిధిలోని కొమురవెల్లి మండల కేంద్రంలో 2016 నవంబర్ 3న జరిగిన చోరీ సొత్తు 7 తులాల బంగారు, 30 తులాల వెండి ఆభరణాలను చేర్యాల పోలీసులు రికవరీ చేశారు. గురువారం స్థానిక సీఐ కార్యాలయంలో హుస్నాబాద్ ఏసీపీ మహేందర్ విలేకరలకు వివరాలను వెల్లడించారు. 2016 నవంబర్ 3న కొమురవెల్లిలో తాళం వేసి ఉన్న దొడ్ల సిద్దయ్య ఇంట్లో చోరీ జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కొమురవెల్లి పోలీసులు విచారణ మొదలు పెట్టారు. గురువారం కొమురవెల్లి–గౌరాయపల్లి రహదారిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన సాయిదన్రాజ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. సిద్దయ్య ఇంట్లో చోరీకి పాల్పడినట్లు దన్రాజ్ అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి 7 తులాల బంగారం, 30 తులాల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రికవరీ సొత్తును బాధితులకు అప్పగించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఇటీవల వైన్ షాపుల్లో చోరీకి పాల్పడిన దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఏసీపీ మహేందర్ చెప్పారు. సీపీ శివకుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని రంగంలోని దింపినట్లు వెల్లడించారు. చోరీని ఛేదించిన సీఐ చంద్రశేఖర్‌గౌడ్, కొమురవెల్లి ఎస్ఐ సతీష్‌కుమార్, కానిస్టేబుల్ శ్రావణ్‌కుమార్, సంతోష్, సీసీఎస్ సిబ్బందిని అభినందించారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

బీట్ అధికారి ఇంట్లో టేకు కలప

- ఇద్దరిపై కేసు నమోదు
- కలప, ఆటో స్వాధీనం

నారాయణఖేడ్: నారాయణఖేడ్ అటవీ శాఖ కార్యాలయంలో బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శంకర్ వద్ద అక్రమంగా నిల్వ ఉన్న టేకు కలపను స్వాధీనం చేసుకున్నట్లు అటవీ శాఖ రేంజి అధికారి గణేష్, నారాయణఖేడ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నరేందర్ తెలిపారు. అటవీ శాఖ బీట్ అధికారి శంకర్ తన ఇంట్లో అక్రమంగా టేకు కలపను నిల్వ ఉంచుకోవడమే కాకుండా పట్టణంలోని ఓ కార్పెంటర్ దుకాణంలో కట్టెలను కోయిస్తున్నట్లు డీఎఫ్ఓకు ఫిర్యాదు అందిందని రేంజ్ అధికారి గణేష్ తెలిపారు. డీఎఫ్ఓ ఆదేశాల మేరకు పోలీసుల సహాయంతో దాడులు జరిపినట్లు తెలిపారు. పట్టణంలోని బసవేశ్వర చౌక్‌లో గల మల్లన్నకు చెందిన కార్పెంటర్ దుకాణంలో కొంత టేకు కలపను ఆటోలో తీసుకురాగా... ఆ కలపను స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం పట్టణంలోని హనుమాన్ కాలనీలోని ఆయన ఇంటిని సోదా చేయగా అక్కడ కూడా టేకు కలప లభించిందన్నారు. మొత్తం 218 టేకు చెక్కలు ఉన్నాయన్నారు. వీటి విలువ రూ.30,224 వరకు ఉంటుందన్నారు. శంకర్ ఇంట్లోని మరో గదిలో ఓ అధికారి అద్దెకు ఉంటున్నారని ఆ గదిని సీజ్ చేశామన్నారు. అద్దెకు ఉన్న అధికారి వచ్చాక సీలు తొలగించి పరిశీలిస్తామన్నారు. అటవీ శాఖ బీట్ అధికారి శంకర్, కార్పెంటర్ దుకాణం యజమాని మల్లన్నపై కేసు నమోదు చేశామన్నారు. కర్ణాటక రాష్ట్రం నుండి కలపను కొనుగోలు చేసుకొని తెచ్చారని బీట్ అధికారి శంకర్ తెలిపారు.


ఇంట్లో పట్టుబడిన టేకు కలప


అధికారులు స్వాధీనం చేసుకున్న టేకు కలప

ట్రాక్టర్‌తో సహా బావిలో పడి రైతు మృతి


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

వెల్దుర్తి(తూప్రాన్): భూమిని చదును చేస్తూ చూసుకోకుండా నడిపించడంతో ట్రాక్టర్‌తో సహా రైతు బావిలో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని మానెపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన రైతు పుల్లబోయిన వెంకటయ్య(35) ఊరచెరువు సమీపంలోని తన పొలంలో ట్రాక్టర్‌తో చదును చేపట్టాడు. చెరువు సమీపంలోనే బావి ఉన్న విషయాన్ని గమనించకుండా తోలడంతో ట్రాక్టర్‌తో సహా రైతు బావిలో పడి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి భార్య సుగుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై కిషన్‌నాయక్ తెలిపారు.

లాడ్జి పైనుంచి పడి వ్యక్తి మృతి


స్వామినాథన్ మృతదేహం

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని గణపతి లాడ్జి మొదటి అంతస్తు పైనుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి కథకం ప్రకారం... తమిళనాడు కోయంబత్తూరుకు చెందిన కార్తీకేయన్ స్వామినాథన్(41) గత నెల 29 తేదీన సొంత పనిమీద వచ్చి పటాన్‌చెరులోని గణపతి లాడ్జిలో దిగాడు. గురువారం మధ్యాహ్నం లాడ్జి మొదటి అంతస్తు పైనుంచి కార్తీకేయన్‌స్వామినాథన్ కింద పడ్డాడు. స్థానికులు 108 వాహనంలో పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

ఒంటరితనం భరించలేక మహిళ ఆత్మహత్య

బెజ్జంకి(సిద్దిపేట): ఒంటరితనం భరించలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బేగంపేట గ్రామంలో గురువారం చోగు చేసుకుంది. ఎస్ఐ అబిలాష్ కథనం ప్రకారం... బేగంపేట గ్రామానికి చెందిన అన్నాజి సువర్ణ(40) 20 సంవత్సరాల క్రితం భర్తతో విడిపోయిన ఒక్కతే ఉంటోంది. ఒంటరితనం భరించలేక గురువారం ఇంట్లో కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమీప బంధువు తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఝరాసంగం(జహీరాబాద్): జీవితంపై విరక్తి చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన సంగందొడ్డి సతీష్(21) సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. తల్లిదండ్రులు చనిపోవటంతో సొంత పనులు చేసుకునేందుకు ఇబ్బంది పడేవాడు. దీంతో విరక్తి చెందిన సతీష్ ఈ నెల 1న సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం అతన్ని జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందతూ గురువారం మృతి చెందాడు. మృతుడి సోదరుడు ఆనంద్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ లవకుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసున్నట్లు తెలిపారు.

డ్రైంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురికి జైలు

మెదక్ మున్సిపాలిటీ: డ్రంకెడ్రైవ్‌లో పట్టుబడిన నలుగురికి మొబైల్ మేజిస్ట్రేట్ అన్నపూర్ణశ్రీ జైలు శిక్షతో పాటు జరిమానా విధించారని పట్టణ ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లింగంపేట మండలం పర్మల్‌కు చెందిన చాకలి రవికి రూ.వెయ్యి జరిమానా, 3 రోజుల జైలు, హవేళిఘణాపూర్ మండలం రాజిపేట తండాకు చెందిన బానోత్‌పూర్యకు రూ.వెయ్యి జరిమానా, ఒకరోజు జైలు, మల్కాపూర్ తండాకు చెందిన ధరావత్ పంతులుకు రూ.వెయ్యి జరిమానా, ఒకరోజు జైలు, మెదక్ పట్టణానికి చెందిన క్రాంతికిరణ్‌కు రూ.వెయ్యి జరిమానా, 4 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ-కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

సిద్దిపేట వాతావరణం

గరిష్టం కనిష్టం
24.0°/12.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు–ఖాళీ లేవు
రూ.50 గదులు –ఖాళీ లేవు
రూ.100 గదులు–ఖాళీ లేవు
రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ–ఖాళీ లేవు
వసంతోత్సవం–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–ఖాళీ లేవు
శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని మల్లికార్జునస్వామి ఆలయంలో గురువారం భక్తుల రద్దీ సాధరణంగా ఉంది. భక్తులు స్వామి వారిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4.30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్థన). 4.30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7.30 నిత్యాభిషేకం. రాత్రి 8.30 గంటలలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10.30 నుంచి స్వామి వారి నిత్య కల్యాణం. రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ)

ఆలయంలో శుక్రవారం గదుల సమాచారం:
రూ.300 గదులు 83 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 31 ఖాళీగా ఉన్నాయి.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 94910 00652
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి
ఎం.పోచయ్య ఫోన్: 95537 83488




Padi-Panta



జింక్ లోపం.. మామిడికి శాపం

నివారిస్తే పంటకు మేలు ❖ టేక్మాల్ హెచ్ఈఓ వివేక్‌వర్ధన్‌రెడ్డి



పూత దశలో ఉన్న మామిడి చెట్టు, వివేక్‌వర్ధన్‌రెడ్డి, హెచ్ఈఓ టేక్మాల్ (97042 40094)

టేక్మాల్(మెదక్): నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో చాలామంది రైతులు మామిడి తదితర పండ్ల తోటలు సాగుచేస్తున్నారు. వివిధ కారణాలతో మామిడిలో జింక్‌లోపం ఏర్పడుతుంది. జింక్‌లోపంతో రైతన్న ఆశించిన స్థాయిలో దిగుబడి పొందలేకపోతున్నారు. ప్రస్తు తం మామిడితోటలు పూతదశలో ఉన్నందున జింక్‌లోపం సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని టేక్మాల్ హార్టికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (హెచ్ఈఓ) వివేక్‌వర్ధన్‌రెడ్డి తెలిపారు. జింక్‌లోపం తలెత్తకుండా తీసుకోవాల్సిన సలహాలు, సూచనలు మీకోసం..

జింక్ లోపానికి కారణాలు..

- తోటలు అనువు కాని సమయంలో సాగుచేయడం
- నేల లోపలి పొరలో సున్నపురాళ్లు, గులకరాళ్లు ఎక్కువగా ఉండడం
- నేలలో బాస్వరం, మేగ్నీషియం ఎక్కువగా ఉన్నప్పుడు సేంద్రియ ఎరువులు తక్కువైనప్పుడు జింక్ లోపం ఏర్పడుతుంది.

లక్షణాలు..

జింక్‌లోపంతో చెట్ల పత్రాలసైజు భాగా తగ్గి సన్నగా మారుతాయి. పత్రాల మధ్య అక్కడక్కడ లేతపసుపు రంగు మచ్చలు, సారలు కనిపిస్తాయి. కొమ్మల్లో కనువుల మధ్య దూరం బాగా తగ్గి లేతచిగుర్లు గుబురుగా ఉంటాయి. కొమ్మలపై బెరడు కూడా సన్నగా ఉంటుంది. దిగుబడి గణనీయంగా తగ్గుతుంది.

నివారణ..

- హెక్టారు భూమి నుంచి ఏడాదిలో 0.5కిలోల జింక్‌ను మొక్కలు తీసుకుంటాయి. లోపానికి గురైన మొక్కలకు జింక్‌ను నీల్లతో కలిపి పిచికారీ చేయాలి.
- ఎరువుల రూపంలో భూమిలో వేయాలి. ఎకరానికి 4కిలోల జింక్ అవసరమవుతుంది.
- ఆమ్లనేలల్లో ఎరువు రూపంలో వేయడం కంటే పిచికారీ చేయడం మేలు. ఎందుకంటే భూమిలో మట్టి రేణువులు జింక్‌ను పట్టేస్తాయి.
- జింక్‌సల్ఫేట్ 2.5గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపిన ద్రావనాన్ని లేత ఆకులు బాగా తడిపేలా పిచికారీ చేయాలి. ఈ మాదిరి జింక్‌లోపం తగ్గే వరకు రెండు లేదా మూడుసార్లు పదిరోజులకు ఒకసారి పిచికారీ చేయాలి.
- ముందుజాగ్రత్తగా వయస్సును బట్టి మొక్కలకు జింక్‌ను అందజేయాలి.
- భూసార పరీక్ష చేయించి నేలలోని జింక్‌స్థాయిని తెలుసుకొని సిఫారసు చేసిన మోతాదులో జింక్ వేసుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	180	210

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

మురుగుతో అవస్థలు

- చాలా కాలనీల్లో రోడ్డు ప్రక్కనే మురికి కాలువలు
- దోమలతో ప్రజలకు ఇబ్బందులు
- వర్షాలు పడితే గందరగోళమే



మైత్రివనంలో రోడ్డు పై ప్రవహిస్తున్న మురుగు నీరు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ అయినప్పటికి పట్టణంలో పలుకాలనీలో మురికి కాలువలు మాత్రం అలగే ఉన్నాయి. సిద్దిపేట పట్టణంలో ఇప్పటికీ చాలా నూతన వీధులలో మురికి నీరు పోవుటకు సరైనటువంటి చర్యలు తీసుకొవడం లేదు. సిద్దిపేట జిల్లా కేంద్రం అయినప్పటి నుంచి పట్టణంలో అనేక నూతన కాలనీలు వెలిశాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రం అవటం వలన పట్టణ వైశాల్యం పెరుగుతుంది. పట్టణంలో నూతన కాలనీలు వెలుస్తున్నాయి. ఇప్పటికీ పట్టణంలో ఉన్నటువంటి కాలనీలలో కూడా మురికి నీటి వ్యవస్థ బాగులేదని ప్రజలు వాపోతున్నారు. సిద్దిపేటలో కొన్ని కాలనీల్లో రోడ్డు పక్కల నుంచి మురికి నీరు పారుతుంది. మురికినీరు ప్రవహిస్తున్నటు వంటి దారుల వెంట ప్రయాణించాలంటే ప్రజలకు తలకు మించిన భారంగా తయారయింది. కొన్ని వీధులలో దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేటికి ఇవే తిప్పలు తప్పడం లేదు. జిల్లా కేంద్రమయిన పట్టణంలో పలు వీధులలో ప్రజలకు ముఖ్య జీవానాడీగా మట్టి రోడ్లే ఉన్నాయి. ముఖ్యంగా పట్టణంలోని కల్వకుంట కాలనీ, కేసీఆర్‌నగర్, కుషాల్‌నగర్, మణికంఠనగర్, హౌజింగ్‌బోర్డ్, మైత్రీవనం, కార్తికేయకాలనీ, అంబేద్కర్ కాలనీలలో ప్రజలు అత్యధిక సంఖ్యలో నివసిస్తున్నారు, అక్కడ చిన్నపాటి చేతి పరిశ్రమలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ ఈ కాలనీలలో పలు వీధులలో మురిగునీరు రోడ్డు పక్కనే నిలువడం వలన ప్రజలు నానా తిప్పలు పడుతున్నారు. మైత్రీవనంలోని పలు వీధుల్లో గృహాల నుంచి మురికినీరు నేరుగా మట్టి రోడ్డు పైకి రావడంతో రోడ్లు దెబ్బతింటున్నాయి. వర్షకాలం వచ్చిందంటే చాలు ఈ కాలనీవాసుల అవస్థలు అన్ని ఇన్నికావు. కొన్ని సందర్భాల్లో చిన్నారులు ఆటలు అడుకోవటానికి వెళ్లి మురికి కాలువలోకి దిగటం వలన అనారోగ్యలకు గురవుతున్నారు. మరికొన్ని కాలనీలలో రహదారులు ఇరుకుగా ఉండటం వలన మురికి కాలువలు చిన్నగా ఉండటం మురికి నీరు రోడ్డు పైకి వస్తుంది. దీంతో బాటసరులు, ద్విచక్ర వాహానదారులు ఆదారి వెంట వెళ్లినపుడు వారిపై చీమ్ముతుంది. కావునా అధికారులు పట్టణంలో ఉన్నటువంటి మురికి కాలువలను పెద్దగా నిర్మించటం వలన ప్రయోజనం కల్గుతుందని పలు కాలనీల ప్రజలు వాపోతున్నారు.



హౌజింగ్‌బోర్డ్ కాలనీలో మురుగు నీటి కాలువలు

మురికి నీరు రోడ్డు పైకి రాకుండా చుడాలి.



నేను గత 10 సంవత్సరాలుగా ఈ వీధిలోనే ఉంటున్నాను. రోడ్డుపైకి మురుగు కాలువలో నుంచి నీరు వస్తుంది. దీంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. రోడ్డుపై చాలా మంది చిన్నారులు, మహిళలు నడుస్తూ వెళుతుంటారు, దీంతో వారు మురికి నీటిని దాటుతూ వెళ్లాల్సి ఉంటుంది. మురికి నీరు రోడ్లపై ప్రవహించటం వలన, దారి వెంట వెళుతున్న వాహానలతో అనేక గుంతలు ఎర్పడుతున్నాయి. కావున అధికారులు స్పందించగలరు.

– పర్శరాములు, హౌజింగ్‌బోర్డు కాలనీ



బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థలో ఉంది. భవనం పై పెచ్చులూడి పడుతూ ప్రమాదకరంగా ఉంది. విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి జంకుంతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతు చేపించాలి.

–పంపినవారు: క్రాంతి కిరణ్, బెజ్జంకి

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

న్యూస్ బాక్స్

డివిజన్ ఎస్సీ సెల్ కన్వీనర్‌గా పంగ సాయి



నియామకపత్రం అందిస్తున్న నాయకులు


సిద్దిపేటటౌన్: సిద్దిపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్‌గా సిద్దిపేటకు చెందిన పంగ సాయి నియామకం అయ్యారు. గురువారం సిద్దిపేటలో ఈ మేరకు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గాలెక్క నర్సింహులు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి యాదగిరితో కలిసి నర్సింహులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు జంగిటి శ్రీనివాస్, మిట్టపల్లి గణేష్, చెలికాని యాదగిరి, శివకుమార్ ఉన్నారు.

కళాశాలపై చర్యలు తీసుకోవాలి

చేర్యాల(సిద్దిపేట): మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు కటకం అమరేందర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ జూనియర్ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్ తీసుకుని అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన మెమోలు, టీసీలు ఇవ్వకుండా అనుబంధమున్న డిగ్రీ కళాశాలల్లో చేరాలంటూ ఒత్తిడి చేస్తున్నారన్నారు. వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీకాంత్, ధనుంజయ్, ప్రశాంత్, శివ,భాను, రితిష్, ప్రశాంత్, పరమేష్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

టీఆర్ఎస్ నాయకుడి ఇంటి ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న కనకరాజు కుటుంబం

సిద్దిపేటరూరల్: పుల్లూరు గ్రామానికి చెందిన కుటుంబం రాఘవాపూర్ గ్రామంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకుడైన గ్యార యాదగిరి ఇంటి ముందు ధర్నా చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కనకరాజు కథనం ప్రకారం జెడ్పీటీసీ గ్యార వజ్రమ్మ భర్త యాదగిరి గతంలో నా నుంచి కారును అద్దెకు తీసుకొని నడుపుతుండగా కొండపాక మండలం దుద్దెడ శివారు వద్ద ప్రమాదానికి గురై ధ్వంసమయింది. దానికి రూ.75 వేలు నష్ట పరిహారంగా చెల్లిస్తానని, ఇతర వ్యవహారాలను చూసుకుంటానని చెప్పాడు. 2సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ డబ్బులు ఇవ్వలేదని కనకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. నా డబ్బులు అడగగా యాదగిరి నాకు సంబంధం లేదని చెప్పడంతోనే ధర్నాకు పూనుకున్నానని అన్నారు. ఈ ఘటన మీద యాదగిరిని వివరణ కోరగా తాను 2 సంవత్సరాల క్రితమే రూ.75000 ఇచ్చానని, కారుతో నాకు ఎలాంటి సంబంధం లేనట్లుగా వారు రాతపూర్వకంగా అంగీకార పత్రాన్ని రాసి ఇచ్చారని అన్నారు. మళ్లీ ఇప్పుడు నా ఇంటి వద్దకు వచ్చి డబ్బులు డిమాండు చేయడం సరి కాదన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన

చేర్యాల(సిద్దిపేట): దీర్ఘకాలిక వ్యాధులపై కొమురవెల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రంగు లావణ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ అప్పాయమ్మ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులపై ప్రజలు అవగాన కలిగి ఉండాలన్నారు. క్యాంప్‌లో 102 మంది పాల్గొనగా 6గురికి షుగర్, 4గురికి బీపీ ఉన్నట్లు నిర్ధారించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ(లెప్రసీ) రవి, పీహెచ్‌సీ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, ఎఎన్‌ఎంలు సుహాసిని, రాజారితిక, రోజారాణి, గీత, కరుణ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

24 గంటల కరెంట్ వద్దు



సిద్దిపేటకమాన్: ప్రభుత్వం రైతాంగానికి 24గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం వల్ల అవసరం లేకున్న నీటిని వినియోగించడం వల్ల భూగర్భ జల మట్టం తగ్గి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి 24గంటల కరెంటును రద్దు చేసి 8గంటల కరెంటును ఇవ్వడం వలన రైతులకూ ఉపయోగకరంగా ఉంటుంది.

–బట్ట చంద్రయ్య. మగ్దుంపూర్

త్రీఆర్స్‌పై రాష్ట్ర బృందం సమీక్ష

సిద్దిపేటఎడ్యుకేషన్: ఉన్నత పాఠశాల విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలను స్పష్టంగా నేర్పించేందుకు ప్రవేశపెట్టిన త్రీఆర్స్ కార్యక్రమంపై గురువారం ఇందిరానగర్ జెడ్పీహెచ్ఎస్‌లో రాష్ట్ర బృందం సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా బృందం నాయకుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో త్రీఆర్స్ అమలు బాగుందన్నారు. సెక్టోరియల్ అధికారి డాక్టర్ రమేశ్ ఉపాధ్యాయుల పనితీరును అభినందించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు రమేశ్‌రావు, రవీందర్, రామయ్య, శ్రీనివాస్, ఉమామహేశ్వర్, స్వామి, ముకుందం, విక్రమాదిత్య, రాజయ్యతో పాటు డీసీఈబీ కార్యదర్శి భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు మహాలక్ష్మి, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నకు ఏసీపీ మహేందర్ పూజలు

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామిని హుస్నాబాద్ ఏసీపీ మహేందర్ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ అధికారులు మహేందర్‌కు శాలువ కప్పి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు మల్లికార్జున్, సాంబయ్య, ఆలయ సూపరింటెండెంట్లు రావుల సుదర్శన్, నీల చంద్రశేఖర్ తదితరులున్నారు.


మల్లన్నకు పూజలు చేస్తున్న ఏసీపీ మహేందర్

స్వచ్ఛతకై విద్యార్థుల శ్రమదానం

సిద్దిపేట ఎడ్యుకేషన్: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ 4వ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం కళాశాల ఆవరణలో స్వచ్ఛతకై విద్యార్థులు శ్రమదానం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనురాధలు మాట్లాడుతూ.. దేశానికి యువతే బలమని యువత స్వచ్ఛతతో పాటు అన్నింటిలో ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వృక్షశాస్త్ర విభాగం తోటలోని పిచ్చిమొక్కలను తొలగించి మొక్కలకు పాదులు సరిచేసి నీరు పోశారు.

'దుబ్బాక'ను సందర్శించిన కేంద్ర బృందం


కమిషనర్‌తో సమీక్షిస్తున్న కేంద్ర బృందం

దుబ్బాకటౌన్: పట్టణంలో జరుగుతున్న స్వచ్ఛత పనులను పరిశీలించేందుకు స్వచ్ఛ సర్వేక్షన్– 2018 కేంద్ర బృందం గురువారం పట్టణానికి చేరింది. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు సోమనాథ్, ప్రశాంత్‌తో పాటు సర్వేయర్ వెంకటేశ్, కమిషనర్ నర్సయ్యతో సమీక్షించారు. ఈ సందర్భంగా గత ఏడాది నగర పంచాయతీ వార్డుల్లో తీసుకున్న స్వచ్ఛత పనులకు చెందిన రికార్డులను పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, చెత్త సేకరణ తదితర అంశాలపై సమీక్షించారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న రాధాకృష్ణశర్మ

చిన్నకోడూరు(సిద్దిపేట): పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. గురువారం మండలంలోని చంద్లాపూర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలతో పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. మిషన్‌కాకతీయ, భగీరథ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. వచ్చే ఖరీఫ్ నాటికి రంగనాయక సాగర్ ప్రాజెక్ట్ పూర్తిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మంగమ్మ, ఎంపీటీసీ అరుణ, నాయకులు భద్రయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న రాజనర్సు

సిద్దిపేటఎడ్యుకేషన్: జిల్లాను క్రీడాహబ్‌గా మార్చేందుకు మంత్రి హరీశ్‌రావు అహర్నిశలు కృషిచేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభించి.. మాట్లాడారు. జిల్లా కేంద్రంలో క్రీడల కోసం అనేక సౌకర్యాలను మంత్రి కల్పిస్తున్నట్లు చెప్పారు. వాటిని ఉపయోగించుకుని క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ మాట్లాడుతూ.. అండర్ 10, 12, 14 విభాగాల్లో బాలబాలికలకు పోటీలను నిర్వహించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి వెంకటస్వామి, ఒయస్సీ బాల్‌రాజు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రామిరెడ్డితో పాటు రామేశ్వర్‌రెడ్డి, దామెర మల్లేశం, శ్రీనివాసులు, ఉప్పలయ్య, అశోక్, రంగనాథ్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన బూర విజయ


మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న బూర విజయ

సిద్దిపేటజోన్: రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావును సిద్దిపేట, జనగామ జిల్లాల మహిళా శిశు సంక్షేమశాఖ కోఆర్డినేటర్ బూర విజయ గురువారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి..నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట టీఆర్ఎస్ నాయకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి చెంతకు వైద్య సేవలు

నంగునూరు(సిద్దిపేట): సామాన్య ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జెడ్పీవైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. గురువారం వెంకటాపూర్‌లో (ఎన్‌సీడీ) అసంక్రామిత వ్యాధులపై ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆరోగ్య వంతమైన సమాజ స్థాపన లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసున్నామన్నారు. ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సీడీ ద్వారా ఆరోగ్య సిబ్బంది ప్రతీ ఇంటికి తిరిగి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా 489 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గీత వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ మంజుల, ఎంఈఓ దేశిరెడ్డి, హెచ్ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పీహెచ్ఎన్ సుందరి, ఎల్‌టీ విజయ్, నాయకులు సంతోష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

సిద్దిపేటఎడ్యుకేషన్: పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బారావుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి తాటికొండ రవి మాట్లాడుతూ.. గత శనివారం సదరు పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి ఆంజనేయులును కొందరు బయటకు తీసుకెళ్లి దాడికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందన్నారు. బాధిత విద్యార్థి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థిపై దాడి జరిగిందని ఆరోపించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో విద్యార్థి నాయకులు సంజయ్, శ్రావణ్, వరుణ్, మనోహర్ తదితరులున్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు


సిద్దిపేట ఎడ్యుకేషన్: స్వామీ వివేకానంద 155వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 8, 9తేదీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు ఏబీవీపీ నగరకార్యదర్శి అటకారి గిరీష్ చెప్పారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడారు. రెండురోజుల పాటు విద్యార్థులకు వాలీబాల్, క్రికెట్, వ్యాసరచన, రంగోళి పోటీలు జరుగుతాయన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించే ఈ పోటీల్లో ప్రతి కళాశాల నుంచి క్రికెట్, వాలీబాల్ పోటీలకు ఒక జట్టు మాత్రమే పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ఇందుకు ఎంట్రీ ఫీజుగా రూ.400లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రంగోళిలో పోటీ పడేవారు రంగులను వెంట తెచ్చుకోవాలన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ జోనల్ ఇంచార్జీలు గుండం పవన్, గోధూరి మహేష్, సంపత్, రాజు, రేవంత్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గిరీష్

బ్రెయిలీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న జరీనాబేగం

సిద్దిపేటటౌన్: లూయీ బ్రెయిలీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి జరీనాబేగం అంధులకు సూచించారు. గురువారం లూయీ బ్రెయిలీ జన్మదినం పురస్కరించుకొని జిల్లాలోని అంధుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. సదరం డీపీఎం, పెన్షన్ ఇన్‌చార్జి రాజు మాట్లాడుతూ.. వికలాంగులకు, అంధులకు సంబంధించి సదరం సర్టిఫికెట్లు, పెన్షన్ల సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. అనంతరం పలువురు దివ్యాంగులు మాట్లాడుతూ.. వికలాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే రూ.లక్ష ప్రోత్సాహకం ప్రకటించడంపై సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ స్వామి, జిల్లా మాజీ సంక్షేమ అధికారి సుధాకర్‌రెడ్డి తదితరులున్నారు.





అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు.

అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైంటేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా.. సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమి లో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

యోగానందం

- నిత్యం యోగాతో రుగ్మతలు దూరం
- రోజంతా ఉత్సాహం.. హుషారు
- నడవడికలో సానుకూల మార్పులు
- విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత
- సాధనపై ఆసక్తి చూపుతున్న జనం
- పెరుగుతున్న శిక్షణ సంస్థలు



సంగారెడ్డి టౌన్: యోగా భారతీయుల వారసత్వం. ఇది పెద్ద సంపద. ఒకప్పుడు కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైంది. ప్రతి వ్యక్తి అభద్రత భావం, ఒత్తిడి లేకుండా ఉంటేనే ఏ రంగంలో అయిన రాణించగలుగుతారు. నిత్యం వృత్తి పరంగా ఎంత కష్టపడినా రోజుకు రెండు గంటలు ఎవరికీ వారు కొంత సమయాన్ని యోగ చేసేందుకు కేటాయించుకుంటే ఆరోగ్యంతో పాటు ఆనందం మన సొంతమవుతుంది. యోగ చేయడం ద్వారా సంపూర్ణం ఆరోగ్యం సాధించవచ్చు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా యోగ చేయాలి. ప్రపంచ దేశాలు మొత్తం ఇప్పుడు యోగా వైపు చూస్తున్నాయి. యోగా చేయడం వల్ల విద్యార్థులు చదువుపై ఏకాగ్రత సాధించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఉదయం వేళలో ఖాళీ పొట్టతో యోగాభ్యాసం చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు. యోగ చేయకుండా వ్యాధి రహితంగా ఒత్తిడి లేకుండా ఆనందకరంగా జీవనం సాగించడం సాధ్యంకాదు. యోగాభ్యాసంతో ఏ వ్యాధినైనా నియంత్రించవచ్చని సంబంధిత నిపుణులు చెబుతున్నారు. ఈ బీజీ జీవితంలో చాలా మంది ఆరోగ్యంపై దృష్టి సారించలేకపోతున్నారు. పని ఒత్తిడితో విశ్రాంతి లేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లతో వయస్సుతో సంబంధం లేకుండా అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఒత్తిడిని జయించాలంటే యోగ ఒక్కటే పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు. జూన్ 21ని అంతర్జాతీయ యోగ దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడంతో యోగ గొప్పతనం ప్రపంచానికి చాటినట్లు అయ్యింది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- పరిసరాలను , శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలి.
- ఏమి తినకుండా అంటే ఖాళీ కడుపుతో యోగ చేయాలి.
- తేలికపాటి సౌకర్యంగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలి.
- హడావుడిగా కాకుండా ఆసనాలను నెమ్మదిగా వేయాలి.
- ముందుగా శరీరం గురించి తెలుసుకోవాలి.
- ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాసలను జాగ్రత్తగా గమనిస్తుండాలి.
- సాధ్యమైనంత వరకు ముక్కు ద్వారానే శ్వాస తీసుకోవాలి. కొన్ని సందర్భాల్లో తప్ప నోటి ద్వారా గాలిపీల్చకూడదు. వదలకూడదు, యోగా గురువు సూచించినట్లుగా ఆసనాలు వేయాలి.
- యోగ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ధ్యానంతో ముగిస్తే మంచి లాభాలుంటాయి.
- యోగా చేసిన 20 నుంచి 30 నిమిషాల తర్వాత స్నానం చేయాలి.
- యోగ పూర్తి అయిన 30 నిమిషాల అనంతరం ఆహారం తీసుకోవాలి.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో యోగా శిక్షణ ఇచ్చే కేంద్రాలు సుమారు 10 వరకు ఉన్నాయి. రకరకాల యోగ పద్ధతుల్లో ప్రజలకు పలు సంస్థలు శిక్షణ ఇస్తున్నాయి. సంగారెడ్డి పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌లోని శిశు మందిరం పాఠశాలలో పతాంజలి యోగ పీఠం ద్వారా శిక్షణను ఉచితంగా ఇస్తున్నారు. ఈ శిక్షణ కేంద్రాన్ని 'సాక్షి' సందర్శించి శిక్షణ పొందుతున్న వారితో ముచ్చటించింది.

వ్యాధులు దూరమవుతాయి



2004 సంవత్సరం నుంచి యోగాభ్యాసం చేయడం జరుగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగా తప్పనిసరి. యోగా చేసే వారు ఎటువంటి పరిస్థితులైన తట్టుకునేందుకు సిద్ధంగా ఉంటారు. సంగారెడ్డితో పాటు జహీరాబాద్, సదాశివపేట, పటాన్‌చెరు తదితర ప్రాంతాల్లో ఉచిత యోగా కేంద్రాలు నిర్వహించబడుతున్నాయి. వేళలో యోగా చేస్తే మంచిది. ప్రాణాయమంతో గుండె సంబంధత వ్యాధులు, కపాల భాతీతో లీవర్ సంబంధ వ్యాధులు అనులోమ్, వీలోమ్‌తో రక్తపోటు దూరమవుతాయి. నేర్చుకున్న తర్వాత సాధకుడి స్థితిని బట్టి అభ్యాసం చేయాలి. ప్రాణయామం ఏ వయస్సు వారైనా చేసుకోవచ్చు. ఐదు సంవత్సరాల వయస్సు గల వారు యోగాను మొదలు పెట్టవచ్చు. ముఖ్యంగా సాత్వికాహారం తప్పనిసరి. – నవాజ్ రెడ్డి, యోగా గురువు

బరువు తగ్గాను



15 రోజుల్లో అధిక బరువు తగ్గాను. 80 కిలోల నుంచి 72 కిలోల వరకు తగ్గాను. యోగాతో పాటు ఆహార నియమాలు పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉన్నాను. – నర్సింలు



ధ్యానంలో సాధకులు

ప్రతిరోజు తప్పనిసరిగా..



పది సంవత్సరాలుగా యోగ సాధన చేస్తున్నాను. బీపీ, షుగర్ కంట్రోల్‌లో ఉన్నాయి. మందులు వాడుతూనే ప్రతి రోజు యోగా చేస్తాను. ఏలాంటి ఇబ్బంది లేదు. 63 ఏళ్ల వయస్సులోనే ఈజీగా ఆసనాలు వేయగలుగుతున్నాను. – కృష్ణ

వెన్నునొప్పి తగ్గింది



ఆరు నెలలుగా యోగాభ్యాసం చేస్తున్నాను. వెన్నునొప్పి, కీళ్లనొప్పులు పూర్తిగా తగ్గాయి. డాక్టర్లు సైతం సూర్యనమస్కారాలు చేయాలని సూచిస్తున్నారు. యోగాతో చాలా రిలీఫ్‌గా ఉంది. – శ్రీనివాస్

కోపం తగ్గిపోయింది..



పనిలో భాగంగా అనేక కారణాలతో ఎంత ఒత్తిడికి గురైనప్పటికీ ముందులా కోపం రావడం లేదు. యోగా అనంతరం శారీరకంగా ఫిట్‌నెస్‌తో ఉన్నాను. పూర్తి ఆరోగ్యంగా కూడా ఉన్నాను. – రాజు

యువత ముందుకు రావాలి



జిమ్‌ల వల్ల ఫిజికల్ ఫిట్‌నెస్ మాత్రమే సాధ్యమవుతుంది. మానసిక ప్రశాంతత ఆరోగ్యం కోసం యువత యోగా నేర్చుకునేందుకు ముందుకు రావాలి. – మహేశ్

ప్రభుత్వం ప్రారంభించాలి..



ప్రజలకు ఆరోగ్యాన్ని ఇచ్చే యోగ సెంటర్‌లను ప్రభుత్వం ప్రారంభించాలి. క్రీడలను ప్రోత్సాహిస్తున్నట్లుగా ప్రత్యేక భవనలు ఏర్పాటు చేసి సంపూర్ణ ఆరోగ్యం కలిగిన సమాజ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. – సతీశ్

హరిద్వార్‌లో శిక్షణ..



గతంలో వెన్నునెప్పి ఉండేది. 12 సంవత్సరలుగా యోగ చేస్తున్నాను. హరిద్వార్‌లో శిక్షణ పొందాను. గతంతో పోల్చితే ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా ఉన్నాను. –రాజ్‌కుమార్

సొంతింటి కల సాకారం

- పిట్టలవాడలో 22 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తి
- ప్రతి ఇంటి ఎదుట సీసీ రోడ్డు
- ఇళ్ల చుట్టూ పచ్చని మొక్కలు
- ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణం
- ఆనందంలో గ్రామస్తులు



పిట్టలవాడలో నిర్మించిన సీసీ రోడ్లు



మిషన్ భగీరథలో నిర్మించిన వాటర్ ట్యాంక్

తొగుట(దుబ్బాక):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పిట్టలవారి జీవితాల్లో వెలుగులు నింపింది. తొగుట మండలం గోవర్దనగిరి మదిర చిన్న ముత్యంపేట (పిట్టలవాడ) వాసులు ఇన్నాళ్లు ఇళ్లు లేక గ్రామాలకు దూరంగా అడవి ప్రాతంలో పూరిగుడిసెల్లో నివాసముంటున్నారు. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ...బతుకులు వెళ్లదీసేవారు. రెక్కల కష్టాన్ని నమ్ముకుని కుటుంబాలను పోషించుకునేవారు. నిత్యం అడవికి వెళ్లి పిట్టలను పట్టుకుని పట్టణాల్లో విక్రయించి వచ్చిన డబ్బులతో నిత్యావసర వస్తువులు తెచ్చుకుని బతికేవారు. శికారు దొరకని రోజు కుటుంబం మంచినీళ్లతో కుడుపునింపుకునేవారు. అడవిలో పాములు, తేళ్లు వంటి విషపురుగుల మధ్యన బతుకు వెళ్లదీస్తున్నారు. కుటుబాలు పెరిగినా వారు అవే గుడిసెలను పెంచుకుంటూ జీవిస్తున్నరు.

ఈ పరిస్థితుల్లో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం వారి జీవితాల్లో వెలుగులు నింపింది. అర్ధరాత్రి సమయంలో ఏ అవసరమొచ్చినా సుమారు 4 కిలోమీర్ల దూరం వెళ్లాల్సిన దుస్థితి. ఇలాంటి దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్న పిట్టలవారి జీవితాలను మార్చివేసింది ప్రభుత్వం. ఉద్యమ సమయంలో పిట్టలవాడలో పర్యటించిన ప్రస్తుత రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి వారి దీన స్థితిని చూసి చలించిపోయారు. మొట్ట మొదట పిట్టలవాడలో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇక్కడ సుమారు 80 కుటుంబాలు నివాసముంటున్నాయి. మొదటి విడతగా 22 ఇళ్లు మంజూరు చేశారు. రూ 2.83 కోట్ల వ్యయంతో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించారు. అంతేగాకుండా వాడలో మిషన్ భగీరథ పథకంలో 20 వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకును నిర్మించారు. ప్రభుత్వం ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చారు. ఇక్కడ సుమారు 50 మంది బాలబాలికలున్నారు. వీరంతా పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. గత ఏడాది నవంబర్ 17న రాష్ట్ర నీటి పారుదల శాఖమంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా గృహ ప్రవేశాలు చేశారు. ప్రస్తుతం 22 కుటుంబాలు కొత్త ఇళ్లలో నివసిస్తున్నారు. వారికి గ్యాస్ కనెక్షన్ ఇప్పించేందుకు ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. ఇళ్ల మధ్యన సీసీ రోడ్లు నిర్మించి రోడ్డుకు రెండు వైపులా మొక్కలునాటారు. దీంతో పిట్టవాడకు కొత్త శోభ సంతరించుకుంది.



పిట్టలవాడలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు



అందంగా కనిపిస్తున్న ఇళ్లు

కలలో కూడా ఊహించలేదు



ఇన్నాళ్లు పూరి గుడిసెలో ఉంటున్న మాకు ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇస్తుందని కలలో కూడా ఊహించుకోలేదు. ఎమ్మెల్యే సార్ మాకు ఇళ్లు కట్టిస్తామని వస్తే మేమంతా అందరిలాగా వచ్చిపోతారనుకున్నాం. గుడిసెల్లో బతుకుతున్న మాకు ఇంతమంచి భవనం నిర్మించి ఇచ్చారు. మా 22 కుటుంబాల్లో వెలుగులు నింపిన ఎమ్మెల్యే సార్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం. –కాళియ యాదయ్య

కొత్త ఇంటి కల నేరవేరింది



గుడిసెల్లో నివాసముంటూ పిల్లలతో అనేక ఇబ్బందులు పడ్డాం. ఇలాంటి సమయంలో ఎమ్మెల్యే సార్ మాకు చక్కటి డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇచ్చారు. పిల్లలతో సంతోషంగా కొత్త ఇళ్లలో నివసిస్తున్నాం. మాకు గ్యాస్ పొయ్యిలు ఇస్తారని చెప్పిండు. త్వరగా ఇస్తే ఇళ్లముందు వంట చేసుకునుడు తప్పుతది.మహిళల తరఫున సార్‌కు ధన్యవాదాలు చెపుతున్నా. –తుమ్మల యాదమ్మ

జీవితాంతం గుర్తుండే రోజు..



పిట్టలవారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి అందజేయడం జీవితంలో సంతోషకరమైన రోజు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పునులు ప్రారంభించే సమయంలో సాధ్యమయ్యేనా అంటూ నాలో అనుమానం ఉండేది. కానీ నా మిత్రుడు, సర్పంచ్ ఎల్లయ్య పట్టుదలతో 22 ఇళ్లు నిర్మించాం. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిని ప్రోత్సహిస్తున్న సీఎం కేసీఆర్‌కు నియోజకవర్గం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. – సోలిపేట రామలింగారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే

బీమాతో ధీమా

- ప్రతి గ్యాస్‌కు బీమా సౌకర్యం
- తగిన ధ్రువపత్రాలు జతచేస్తే చాలు

టేక్మాల్(మెదక్):

గ్యాస్ దైనందిన జీవితంలో ఒక భాగం. ప్రభుత్వాలు చౌకగా సబ్సిడీపై అందిస్తుండడంతో నిరుపేదల ఇళ్లలోనూ గ్యాస్ వెలుగులు కనిపిస్తున్నాయి. బండ కనిపిస్తుంది. అయితే గ్యాస్ ప్రమాదాలతో పలు ఇబ్బందులు తప్పడం లేదు. వంట గ్యాస్ లీకై ప్రమాదం సంభవిస్తే ఆ సిలిండర్ కంపెనీ ఇండెన్, హెచ్‌పీ, భారత్ ఇలా సంస్థ ఎదైనా ఆ సంస్థ బాధ్యత వహించి ప్రమాదానికి సంబంధించిన నష్ట పరిహారం బీమా రూపంలో చెల్లించాలి. ఈ విషయం వినియోగదారుల్లో చాలా మందికి తెలీదు. వంట గ్యాస్ లీకేజీ వల్ల ప్రమాదం సంభవిస్తే దానికి సంభందించిన బీమా క్లెయిమ్ ఎలా చేసుకోవాలి? నిబంధనలు ఏమిటి?పరిహారం పొందెందుకు ఏయే ధ్రువీకరణ పత్రాలు కావాలో అంశాలతో ప్రత్యేక కథనం..

పబ్లిక్ లయబిలిటీ హామీ ఇలా..

వంటగ్యాస్ (ఎల్‌పీజీ) వినియోగదారులకు ఆయా ఆయిల్ కంపెనీలు పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ కింద బీమా కల్పిస్తున్నాయి. ఈ విషయం ఆ కంపెనీలకు సంబంధించిన సిటిజన్ చార్టులో పేర్కొంటాయి. ఆయా కంపెనీల్లో రిజిస్టరైన ఖాతాదారులందరికి వర్తిస్తుంది. ఈ పాలసీలో థర్డ్ పార్టీ బీమా సౌకర్యం కూడా మిళితమై ఉంటుంది.

బీమా పరిహారం కావాలంటే..

ఇంటిలో వంట గ్యాస్ సిలిండర్ పేలితే తక్షణం ఆ సిలిండర్‌కు సంబంధించిన కంపెనీ డీలర్‌కు(డిస్ట్రిబ్యూటర్) తెలియజేయాలి. అతను ఆ కంపెనీ సెల్ప్ అధికారికి సమాచారం అందిస్తాడు. సెల్ప్ అధికారి స్థానిక తహసీల్దార్, ఇన్సూరెన్స్ సర్వేయర్, అగ్రిమాపక శాఖ అధికారి వచ్చి ఘటన జరిగిన ఇంటిని, చుట్టుపక్కల వారిని విచారిస్తారు. అనంతరం బీమా క్లెయిమ్ చేసెందుకు చర్యలు తీసుకుంటారు. ప్రమాదం జరిగిన ఇంటికి సంబంధించిన గ్యాస్ సిలిండర్ ఎక్కడ బుక్ చేసుకుంటారో ఆ డీలర్ నుంచే ఇన్సూరెన్స్ క్లెయిమ్ అవుతుంది.



ఇలా అయితే వర్తించదు..

- సిలిండర్ బుక్ చేసుకున్న డోర్ నంబర్ కాకుండా మరో డోర్ నంబర్‌లో ప్రమాదం జరిగినప్పుడు.
- సిలిండర్ లీకేజీ అయినప్పుడూ మాత్రమే బీమా క్లెయిమ్ చేస్తారు. ప్రమాదానికి సంబంధించిన ప్రాంతం, వివరాలను ఏడు రోజుల్లోపు బీమా కంపెనీకి అందినప్పుడే క్లెయిమ్ అవుతుంది.
- ఉద్దేశపూర్వకంగా ప్రమాదం సంభవించిందని వినియోగదారుడిపై అనుమానం వచ్చి పోలీస్ విచారణ జరుగుతున్నట్లయితే బీమా వర్తించదు.

రూ.రెండు లక్షల వరకు..

గ్యాస్ లీకేజి వల్ల ప్రమాదం జరిగిన సంఘటనలో వ్యక్తి మృతి చెందితే సుమారుగా రూ.6లక్షలు, గాయాలైతే రూ.25వేల నుంచి రూ.2లక్షల వరకు, ప్రమాదంలో గృహోపకరణాలు, ప్రమాదం చోటు చేసుకున్న ఇల్లు డ్యామేజీకి గురయితే బీమా కంపెనీ సర్వేయర్ సర్వే రిపోర్ట్ సక్రమంగా ఉంటే రూ.2లక్షల వరకు పరిహారం చెల్లిస్తారు. అలాగే వినియోగదారుడికి ఇంట్లో గ్యాస్ లీకేజీ వల్ల చుట్టు పక్కల ఉండే నివాసాల్లోకి ఆ ప్రమాదం పాకితే ఆ ప్రమాదానికి జరిగిన నష్టానికి సంబంధించిన మొత్తం కలిపి బీమా వర్తిస్తుంది.

డిస్ట్రిబ్యూటర్‌కు సమాచారం..

సిలిండర్ పేలితే డిస్ట్రిబ్యూటర్‌కు తక్షణం సమాచారం అందించి కంపెనీ పుస్తకం, బుక్ చేసుకున్న రశీదు, ప్రమాదం జరిగిన ఇంటి డోర్ నంబర్, పరిహారం కోరుతూ అర్జీతో పాటూ డిస్ట్రిబ్యూటర్ వద్ద ఉండే బీమా క్లెయిమ్ దరఖాస్తు అందించాలి. ఈ విషయంలో పౌరసరఫరాల శాఖకు ఏ మాత్రం సంబంధం ఉండదు. ఇదంతా వినియోదారుడు, డిస్ట్రిబ్యూటర్, కంపెనీ అధికారి, బీమా కంపెనీ మధ్య జరిగే వ్యవహారం.

కావాల్సిన పత్రాలు

ప్రమాదంలో మరణించిన సందర్భాల్లో.. సంబంధిత అధికారి జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం, పోస్టుమార్టం రిపోర్టు, అగ్రిమాపక అధికారి నివేదిక, ప్రమాదం జరిగినట్లు రిపోర్టు పత్రాలు ఒరిజినల్స్ జతపరచాలి. గాయపడిన సందర్భాల్లో వైద్యుడి ప్రిస్క్రిప్షన్, మందులు కొనుగోలు చేసిన రశీదు, చికిత్స చేసుకున్న వైద్యుడి నుంచి ధ్రువీకరణ పత్రం, డిశ్చార్జి సమ్మరిని జతపరచాలి. ఆస్తినష్టం జరిగినపుడు బీమా కంపెనీ సర్వేయర్ ఇచ్చిన ధ్రువీకరణ పత్రం జతచేయాలి.



యోగాతో శారీరక, మానసిక దృఢత్వం


మెలకువలు నేర్చుకుంటున్న అంబిటస్ పాఠశాల విద్యార్థులు


యోగాసనాలు వేస్తున్న ఎస్ఆర్‌కే విద్యార్థులు

సిద్దిపేట ఎడ్యుకేషన్: విద్యార్థుల మానసిక, శారీరక దృఢత్వానికి యోగా శిక్షణ శిబిరాలు తోడ్పడతాయని వశిష్టపరంపర ఆధ్యాత్మిక సేవాసమితి యోగా శిక్షకులు డాక్టర్ మధుసూదన్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని అంబిటస్, ఎస్ఆర్‌కే పాఠశాలల్లో 7, 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు యోగా శిక్షణను అందించారు. ఈ సందర్భంగా పలు యోగాసనాలు వేసి విద్యార్థులకు చూపించటంతో పాటు మెలకువలు నేర్పించారు.కార్యక్రమంలో అంబిటస్ పాఠశాల కరస్పాండెంట్ ఎల్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ జ్యోతి, ఎస్ఆర్‌కే పాఠశాల డైరెక్టర్ లక్ష్మణాచారి, హెచ్ఎం భీష్మాచారి.సేవాసమితి ప్రతినిధులు డాక్టర్ వై సరళ, వాసుదేవ్, కిషన్‌లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగూరు ప్రాజెక్టును ఖాళీ చేస్తారా ?

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బి.సంజీవరావు



జోగిపేట(అందోల్): సింగూరు ప్రాజెక్టును ఖాళీ చేస్తారా? అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి బి.సంజీవరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పాయిన నెలలోనే 15 టీఎంసీల నీటిని నిబంధనలకు విరుద్ధంగా శ్రీరాంసాగర్‌కు తరలించారన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రాంతాలకు కేవలం 2 టీఎంసీల నీటిని మాత్రమే వదిలి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. సింగూరు జలాలను ఉమ్మడి జిల్లాలకు మాత్రమే పరిమితం చేయాలని నాయకుల ప్రకటనలు కేవలం ఎన్నికల సమయంలోనే చేస్తున్నారన్నారు. నిండుకుండలా ఉన్న ప్రాజెక్టులోని నీటిని ఖాళీ చేసేందుకే ప్రభుత్వం నిర్ణయించినట్లుగా స్పష్టమవుతుందన్నారు. నియోజవకర్గంలోని 40వేల ఎకరాలకు సేద్యానికి నీరందించేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కాల్వల నిర్మాణానికి రూ.90 కోట్లు మంజూరు చేయించిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. ఆయన పుణ్యమాని ఈరోజు నియోజకవర్గ రైతాంగం సేద్యానికి నీరందుతున్నారు.

17న స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మె

మనోహరాబాద్(తూప్రాన్): స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఈ నెల 17న దేశవ్యాప్త సమ్మెను సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహేందర్ ప్రకటనలో తెలిపారు. గురువారం మండలంలోని కాళ్లకల్ విద్యుత్ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. 17న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో ప్రతి కార్మికుడు, కేంద్ర ప్రభుత్వ పథకాలలో పని చేస్తున్న స్కీం వర్కర్లు, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, కస్తూర్బా టీచర్స్, ఎఎన్ఎంలు, 104, 108 ఉద్యోగులు, ఐకేపీ తదితర కార్మికులందరూ పాల్గొని విజయవంత చేయాలన్నారు. కార్మికులను జాగృతం చేయడం కోసం జిల్లా కేంద్రంలో గల కేవల్‌కిషన్ భవనంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు పాల్గొన్నాలని సూచించారు. ఆయన వెంట జిల్లా నాయకులు బీ. స్వామి, నర్సింలు, రాజు, శ్రీను తదితరులున్నారు.



కేటీఆర్‌ను కలిసిన శంభీపూర్ రాజు

ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్‌రాజు జన్మదినం సందర్భంగా ఆయన గురువారం మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. చిత్రంలో ఎంపీ బాల్కసుమన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

జిల్లాకు 11 వేల 'డబుల్' ఇళ్లు మంజూరు

జిల్లా నోడల్ అధికారి వెంకటేశ్వర్లు

దుబ్బాకటౌన్: రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాకు 11 వేల డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరయ్యాయని డీఎస్ఓ, జిల్లా డబుల్ బెడ్రూం నిర్మాణాల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం దుబ్బాకలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో 6 వేలకు పైగా డబుల్ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. ఇందు కోసం రూ.600 కోట్లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.299 కోట్లు అందించామని చెప్పారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ గుండెల్లి ఎల్లారెడ్డి తదితరులున్నారు.


దుబ్బాకలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

అంతా మా ఇష్టం

రిజిస్టర్లు కొనని ఉపాధ్యాయులు

కొడిపల్లి(నర్సాపూర్): విద్యార్థులకు విద్యాబుద్ధులు, క్రమ శిక్షణ నేర్పాల్సిన ఉపాధ్యాయులే వాటిని ఉల్లంఘిస్తున్నారు. ప్రతిరోజు హాజరు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టాల్సిన ఉపాధ్యాయులు కొత్త ఏడాది ప్రారంభమై నాలుగురోజులు గడుస్తున్నా.. ఇంకా రిజిస్టర్‌ను కొనలేదు. సంతకాలు పెట్టలేదు. ఇదేంటని గ్రామస్తులు ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తే తర్వాత కొనగోలు చేసి సంతకాలు పెడతామని సమాధానం ఇచ్చారు. ఈ సంఘటన కొడిపల్లి మండలంలోని సలాబత్‌పూర్ పంచాయతీ పరిధిలోని పీర్ల తండాలో చోటుచేసుకుంది.

పీర్లతండాలో ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు అజయ్‌కుమార్, విజేత పని చేస్తున్నారు. ప్రతిరోజు విధులకు హాజరుకావల్సి ఉండగా ఒకరు మాత్రమే వచ్చి మరొకరు గైర్హాజర్ అవుతూ షిఫ్టింగ్ పద్ధతిలో డ్యూటీ చేస్తున్నట్టు తండావాసులు గుర్తించారు. ఈ విషయాన్ని సర్పంచ్, ఎంపీటీసీలకు వివరించారు. దీంతో గురువారం సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ తులసి పలువురు గ్రామస్తులతో కలిసి పాఠశాలకు వెళ్లారు. గురువారం విజయ్‌కుమార్ మాత్రమే విధులకు హాజరయ్యాడు. మరో ఉపాధ్యాయురాలు విజేత పాఠశాలకు రాలేదు. కాగా 2, 3వ తేదీల్లో విజయ్‌కుమార్ గైర్హాజరీ కాగా విజేత హాజరయ్యారు. ఈ విషయం పరిశీలించి ఉపాధ్యాయులను అటెండెన్స్ రిజిస్టర్ ఇవ్వమని కోరారు. దీనికి సమాధానంగా వారు మాట్లాడుతూ.. ఇంకా కొనలేదని కొన్ని తర్వాత సంతకాలు చేస్తామని తెలిపారు. ఈ విషయం రాసి ఇవ్వమని తండావాసులు పట్టుపట్టడంతో ఉపాధ్యాయుడు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చాడు. దీంతో ఈ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు.



కొడిపల్లి మండలం సలాబత్‌పూర్ పీర్లతండా పాఠశాల

దోషులను వెంటనే అరెస్టు చేయాలి

వీహెచ్‌పీ జిల్లా సంఘటన మంత్రి నవీన్‌కుమార్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కర్ణాటకలో వీహెచ్‌పీ కార్యకర్త దీపక్‌ను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని వీహెచ్‌పీ జిల్లా సంఘటన మంత్రి కోట నవీన్‌కుమార్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక చోట్ల ఒక వర్గం వారు మరొక వర్గం వారిని హత్యలు చేయడం జరుగుతుందని ఇలాంటివి జరగడం దేశ భద్రతకు భంగం వాటిల్లుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రాజేష్, నరేష్, నాగేందర్, సంతోష్, నాగరాజు, సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నేరవేర్చాలి


కొమురవెల్లిలో టీమాస్ వర్క్‌షాపులో మాట్లాడుతున్న రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు బి.ప్రసాద్

కొమురవెల్లి(సిద్దిపేట): టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని టీమాస్‌ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు బి.ప్రసాద్ అన్నారు. గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలో టీమాస్ ఫోరం మండలశాఖ ఆధ్వర్యంలో టీమాస్ వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో సనాధి భాస్కర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, తాడూరి మల్లేశం, బద్దిపడిగ కిష్టారెడ్డి, సుంచు దేవకుమార్, కిష్టాతో పాటు పలువురు పాల్గొన్నారు.

అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు


అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

సిద్దిపేట జోన్: రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గాలో మంత్రి హరీశ్‌రావు పేరుతో చెదర్ అందజేశారు. గురువారం సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు జావేద్, మోహీయిజ్‌లు చదర్ సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అన్ని ప్రాజెక్టులు త్వరగా పూర్తి కావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశామని తెలిపారు. వారి వెంట అక్బర్, జమ్మూ తదితరులు పాల్గొన్నారు.

కక్ష్యపూరితంగా డీసీసీబీ చైర్మన్‌పై ఆరోపణలు

సిద్దిపేటకమాన్: డీసీసీబీ చైర్మన్‌పై కక్ష్యపూరితంగానే దళిత సంఘాల నాయకులు ఆరోపణలు చేస్తున్నారని టీఆర్ఎస్ నాయకులు జువ్వన్న కనకరాజు పేర్కొన్నారు. గురువారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడారు. దేవేందర్‌రెడ్డి దంపతులు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని, వారిని రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్రలో భాగంగానే అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇటీవల కొండపాకలో జరిగిన సంఘటనలో దళిత సంఘాల నాయకులు బర్రె శ్రీనివాస్, సంపత్‌లు మద్యం మత్తులో దేవేందర్‌రెడ్డిపై అసభ్య పదజాలంతో దుర్భాషలాడి, అవాస్తవ ఆరోపణలు చేశారన్నారు. అట్రాసిటీ ముసుగులో దేవేందర్‌రెడ్డిపై కక్ష్యపూరితంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఆయనపై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోకపోతే తాము ప్రతి ఆరోపణలకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంగ ప్రసాద్, ఎర్ర మహేందర్, బయ్యారపు నందు, ప్రేమ్‌కుమార్, చెప్యాల కిట్టు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే రూ.500 జరిమానా

నగర పంచాయతీ కమిషనర్ నర్సయ్య



దుబ్బాకలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయిస్తున్న కమిషనర్ నర్సయ్య

దుబ్బాక: 'స్వచ్ఛ దుబ్బాక పట్టణంగా మార్చేందుకు ప్రజలు సహకరించాలి, నగర పంచాయతీ పరిధి లోని సమస్యలను తెలుసుకోవడానికి కొత్తగా దుబ్బాక స్వచ్ఛత యాప్‌ను రూపొందించాం. ఈ యాప్‌లో ప్రతి ఒక్కరూ చేరాలి. రోడ్లపై చెత్త వేస్తే రూ.500 జరిమానా విధిస్తాం' అని కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలోని ప్రధాన చౌరస్తాలు, రోడ్లపై చెత్త వేస్తే రూ.500 జరిమానా, బహిరంగ మల విసర్జన నిషేధం తదితర హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ జాతీయస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్–2018 అవార్డు కోసం పోటీ పడుతోందన్నారు. నగర పంచాయతీ పరిధిలోని ప్రజలు సహకరించాలని కోరారు. మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలన్నారు. ఇళ్లు, వ్యాపార, హోటళ్లు, విద్యా సంస్థలు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పడేయొద్దన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడొద్దన్నారు.

త్రీఆర్‌సీ అమలుపై అధ్యయనం



వెంకటాపూర్ పాఠశాలలో అధ్యయనం చేస్తున్న అధికారులు

నంగునూరు(సిద్దిపేట): పాఠశాలల్లో అమలు చేస్తున త్రీఆర్‌సీ విధానంపై రాష్ట్ర వ్యాప్తంగా అధ్యయనం చేస్తున్నామని స్టేట్ మానిటరింగ్ అధికారి సీహెచ్ శ్రీనివాస్ అన్నారు. గురువారం వెంకటాపూర్, నర్మేట, నంగునూరు పాఠశాలలను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. నిరంతర సమగ్ర మూల్యాంకన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సెక్టోరియల్ ఆఫీసర్ రమేశ్, ఎంఈఓ దేశిరెడ్డి ఉన్నారు.

కాలిన మొక్కలు



కాలి బూడిదైన మొక్కలు

సిద్దిపేటరూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మెదటి విడతలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నాటిన మొక్కలు అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలి బూడిదయ్యాయి. ప్రభుత్వం కార్యాలయ ఆవరణలోనే మొక్కలకు రక్షణలేదంటే గ్రామీణ ప్రాంతాల్లోని మొక్కల సంగతేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాలిపోయి రోజులు గడుస్తున్నా వాటి స్థానంలో తిరిగి మొక్కలు నాటకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

సిద్దిపేటటౌన్: పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని కోరుతూ అంబేద్కర్ చౌక్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా చేశారు. అనంతరం కలెక్టరేట్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిషోర్, శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, తిరుపతి, కుమార్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

హద్దులు మాయం

హుస్నాబాద్ అటవీ శాఖ రేంజ్ పరిధిలో అటవీ భూముల సరిహద్దులు చెదిరి విస్తీర్ణం తగ్గిపోతోంది. బడా బాబులు అక్రమాలకు తెరలేపి భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. కొందరు రెవెన్యూ అధికారులు ఆ శాఖలోని లోపాలను ఆసరాగా చేసుకుని కొందరికి పట్టాలు ఇచ్చారు. మరికొందరు అక్రమార్కులు రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని ఉన్నతాధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి పట్టాలు పొంది భూములను కబ్జా చేస్తున్నారు. వందలాది ఎకరాలను అక్రమార్కులు కబ్జా చేయడంతో అటవీ భూములు తగ్గిపోతున్నాయి. అటవీ శాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అటవీ పరిరక్షణ చేసేందుకు ఉన్న అధికారులు అదనపు బాధ్యతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- 790 ఎకరాల లెక్క తేలని అటవీ భూములు
- రికార్డుల ప్రక్షాళనలో వెలుగు చూసిన అక్రమాలు
- కేశ్వాపూర్‌లో రూ.2 కోట్ల విలువైన భూమి కబ్జా?



కేశ్వాపూర్ జీడిగట్ల వద్ద కబ్జాకు గురైన అటవీ భూమి



జిల్లెలగడ్డ శివారులోని అటవీ భూమి

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ అటవీ శాఖ రేంజ్ పరిధిలో కోహెడ, చేర్యాల, అక్కన్నపేట మండలాల్లో 3,933 హెక్టార్లలో భూములు విస్తరించి ఉన్నాయి. హుస్నాబాద్ మండలంలో ఆకునూర్–1, ఆకునూర్–2, రేగొండ, చేర్యాల మండలంలో గురువన్నపేట, చుంచన్నపేట, కోహెడ మండలంలో శనిగరం బీట్లు విభజించి అటవీ పరిరక్షణ చర్యలు చేపడుతోంది. హుస్నాబాద్‌లో రాళ్లు, చెట్లతో కూడి అడవులు ఉన్నాయి. శివారు గ్రామాల రైతులు రాళ్ల, చెట్లను తొలగించి భూములను చదును చేసి కబ్జా చేస్తున్నారు. హుస్నాబాద్ మండలంలోనే 790 ఎకరాల అటవీ భూముల లెక్కలు తేలాల్సి ఉంది. ఉమ్మాపూర్, జిల్లెలగడ్డ, మీర్జాపూర్, రేగొండ అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయనే ఆరోపణలున్నాయి.

– అడవుల పరిరక్షణ, కలప అక్రమ రవాణా, జంతువుల పరిరక్షణకు చర్యలు తీసుకున్న అధికారులు అటవీ భూముల సరిహద్దులను మాత్రం ఎప్పుడూ చూడలేదు. ఏళ్లతరబడి అటవీశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉన్న అధికారులు చూసీచూడనట్లు విధులు నిర్వహిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు ఎలాంటి అడ్డంకులు చెప్పకపోవడంతో రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు పట్టాలు అందజేశారు. అటవీ ప్రాంతం గిరిజన కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 నుంచి 30 ఎకరాలను అడ్డదారిన పట్టాలు ఇచ్చారు. ఇదేమని గ్రామస్తులు ప్రశ్నిస్తే ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని దర్జాగా అటవీ భూములను సాగు చేస్తున్నారు. మరికొందరు ఆక్రమించుకుని పరిశ్రమలను ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు.

– ఉమ్మడి హుస్నాబాద్ మండలం కేశ్వాపూర్ గ్రామ పరిధిలోని జీడిగట్టు సమీపంలో గల సర్వే నంబర్ 154లో 52 ఎకరాల సాగుకు ఉపయోగపడే సారవంతమైన అటవీ భూమి ఉంది. ఇందులో 2.20 ఎకరాలను గౌడ సంఘానికి ప్రభుత్వం కేటాయించింది. మిగిలిన భూమిలో గ్రామస్తులు గొర్లను, పశువులకు మేత కోసం వినియోగించుకుంటున్నారు. ఇటీవల 30 ఎకరాల భూమిని బడాబాబులు ఆక్రమించారని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎకరాకు రూ.3.50 లక్షల నుంచి రూ.4 లక్షల ధర పలికే రూ.2 కోట్ల భూమి కబ్జాకు గురవుతోందని చెప్పారు. ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు పెట్టాలని డిమాండ్ చేశారు.

భూముల వివరాలు..

హుస్నాబాద్ బీట్	1,800 హెక్టార్లు (4,500 ఎకరాలు)
చేర్యాల బీట్	: 0967 హెక్టార్లు
శనిగరం బీట్	: 1,226 హెక్టార్లు
మొత్తం	: 3, 993 హెక్టార్లు

గోదల మేతకు తిప్పలు..



నాలుగు బర్రెలను పెంచుకొంటామంటే సెలక మేతకు రాకుండా దున్నేస్తున్నారు. మా గోదలను ఎక్కడ మేపుకోవాలి. ఇది అన్యాయం.

– యాటకర్ల వెంకట్రాజం, యాటకర్లపల్లె

హద్దులు పెట్టాలి..



సర్వే నంబర్ 154లో 52 ఎకరాల భూమి కబ్జాకు గురవుతోంది. రెవెన్యూ అధికారులకు చెప్పినా సర్వే చేసుడు లేదు. సర్వే చేసి హద్దులు పెట్టాలి.

– గంధపు రమేశ్, సర్పంచ్

లెక్కలు తేలాలి..

భూ రికార్డుల ప్రక్షాళనలో అటవీ భూముల లెక్కలు తేలాల్సి ఉంది. అటవీ శాఖ చెప్పిన లెక్కలకు, మా సర్వేలో వచ్చిన లెక్కలకు 790 ఎకరాల వ్యత్యాసం వస్తోంది.

– విజయసాగర్, తహసీల్దార్

ఇళ్ల నిర్మాణాలను అడ్డుకోవడం తగదు

డీసీసీ జనరల్ సెక్రెటరీ నాగరాజు



డీపీఓకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

సిద్దిపేటటౌన్: 'గత ప్రభుత్వం 1981లో ఎస్సీ కాలనీ నిర్మాణం కోసం నంగునూర్ మండలం బద్దిపడగ గ్రామంలో 5 ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేసి దళితులకు ఇళ్ల నిర్మాణాలు చేసుకోవడానికి పట్టాలు చేసి ఇచ్చింది. ఇప్పుడు ఆ భూముల్లో ఇళ్లను నిర్మించుకోడానికి గ్రామ కార్యదర్శి అనుమతులు ఇవ్వకుండా అడ్డుకోడం తగదు' అని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు అన్నారు. గురువారం లబ్ధిదారులతో కలిసి డీపీఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం ప్రభుత్వమే భూమిని కొనుగోలు చేసి ఇళ్లను సైతం నిర్మించి ఇచ్చిందన్నారు. కాలక్రమంలో కొన్ని ఇళ్లు కూలిపోగా నూతనంగా నిర్మించుకోవడానికి గ్రామ కార్యదర్శిని అనుమతి కోరగా, పర్మిషన్ ఇవ్వకుండా లబ్ధిదారులను వేధిస్తున్నారని ఆరోపించారు. పర్మిషన్ తీసుకోవాలంటూ ముందుగా నోటీసులు జారీ చేసిన కార్యదర్శి తీరా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే అనుమతులు ఇవ్వకుండా తిప్పుతున్నారని అన్నారు. ఇదేమని లబ్ధిదారులు అడుగగా ఈ స్థలాన్ని డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల కోసం కేటాయించినట్లు అంటున్నారని తెలిపారు. ఎస్సీల కోసం కేటాయించిన భూమిని డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల కోసం లాక్కోవడం తగదన్నారు. అనుమతి ఇవ్వకుంటే ఎస్సీ, ఎస్టీ కమిషన్, మానవహక్కుల కమిషన్‌లో కేసులు వేస్తామని హెచ్చరించారు. డీపీఓ స్పందిస్తూ గ్రామ కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడారు. గతంలో ఆ స్థలాలను ప్రభుత్వమే కేటాయించింది కాబట్టి ఆ విషయంలో జోక్యం చేసుకోవద్దని, తిరిగి వారికే అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో తప్పెట రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నముండ్ల వినోద్, బాధితులు కర్ణాకర్, యాదయ్య, సాయి, ఎల్లవ్వ, లక్ష్మి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర



సిద్దిపేటలో..
హలో
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.
ఎంసీఏ
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00
2 కంట్రీస్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.
ఎంసీఏ
సీతారామాంజనేయ

ఆరోగ్యమే..మహాభాగ్యం..



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. కాలంలో వస్తున్న మార్పులు, బిజీబిజీ జీవిత ప్రయాణంలో ఆరోగ్యంపై ప్రజల దృష్టి సారించలేకపోతుండడంతో అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. సాంకేతికత వైపు దూసుకెళ్తున్న క్రమంలో సిద్దిపేట పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లతో మార్నింగ్‌వాకర్స్ వ్యాయామం చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు.

– ఫొటో: సాక్షి,స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

గ్రామాల అభివృద్ధికి మంత్రి కృషి

నంగునూరు(సిద్దిపేట): నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి నీటిపారుదల శాఖా మంత్రి హరీశ్‌రావు దృష్టి సారించారని ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం కొండంరాజ్‌పల్లిలో గ్రామపంచాయతీ, సామూహిక ఫంక్షన్‌హాల్ భవనాలకు శంకుస్థాపన చేశారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనాలకు నిధులు మంజూరు చేయాలని త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ సారయ్య, సర్పంచ్ తుంగ కనకయ్య, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నర్సింహులుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ సోమిరెడ్డి, రమేశ్‌గౌడ్, రైతుసంఘం మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు మాధవరెడ్డి, బ్రహ్మచారి, తిరుపతి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రం, నాగయ్య పాల్గొన్నారు.

సంఘ బాధ్యునికి సన్మానం

సిద్దిపేట ఎడ్యుకేషన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్స్ సంఘానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితుడైన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లెక్చరర్ సుధాకర్‌రెడ్డిని గురువారం కళాశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పరకాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల నుంచి సంఘ బాధ్యుడిగా సుధాకర్‌రెడ్డి రాష్ట్రస్థాయిలో ఉండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం, లెక్చరర్లు విజయభాస్కర్, సత్యనారాయణ, రఘురాజు, గంగాధర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న లెక్చరర్లు

విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకై వినతి



వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలంటూ గురువారం ఇంచార్జీ ఏడీఈ సత్తయ్యకు గ్రామ ఉప సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

డీవైఎఫ్‌వై ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

చేర్యాల(సిద్దిపేట): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని నాగపురి గ్రామంలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్‌వై ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 7వ తేదీ నుంచి క్రికెట్, వాలీబాల్, క్యారమ్, చెస్, పోటీలు నిర్వహిస్తున్నామని క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఎం.శ్రీశైలం 9849069056, కర్ణాకర్ 8500390321లను సంప్రదించాల్సిందిగా కోరారు.

గ్రామసభ బహిష్కరణ

నంగునూరు(సిద్దిపేట): గ్రామసభకు ఎంపీటీసీ రాకపోవడంతో బుధవారం బద్దిపడగలో నిర్వహించిన సభను గ్రామస్తులు బహిష్కరించారు. ఉదయం సభ ప్రారంభం కాగానే గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామ అవసరాలు, సమస్యలపై నిర్వహించిన సభకు ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీనర్సమ్మ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఆమె వచ్చేంత వరకు సభను జరగనివ్వమని తీర్మాణం చేసి గ్రామసభను బహిష్కరించారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ

బెజ్జంకి(సిద్దిపేట): పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను బెజ్జంకి ఎంఆర్సీ కార్యాలయంలో గురువారం ఎంఈఓ పావని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్షుడు బాలయ్య, బుచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, శారద, కవిత, రత్నప్రభ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి

సిద్దిపేటజోన్: సిద్దిపేట మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. గురువారం సిద్దిపేట మున్సిపల్‌లోని 22వ వార్డులో కౌన్సిలర్లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని ఇంటింటా చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి ఇవ్వాలని సూచించారు. అదే విధంగా వార్డులలో నెలకొన్న నీటి, సానిటేషన్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ లక్ష్మణ్, ఎస్సై సత్యనారాయణ, ఏఈ రంజిత్, హెచ్ఏ బాల ఏలం, సిబ్బంది పాల్గొన్నారు.



పర్యటిస్తున్న చైర్మన్ రాజనర్సు, అధికారుల దృశ్యం

బ్యాంక్ అధికారుల చొరవ అభినందనీయం

నంగునూరు(సిద్దిపేట): యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంక్ అధికారులు ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయమని ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆంధ్రబ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం మైసంపల్లిలో ఉచిత శిక్షణా శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంక్‌ల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు రుణాలు అందించడమే కాకుండా యువకులు తమ కాళ్లపై తాము నిలబడేందుకు చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సారయ్య, సర్పంచ్ రాజెల్లయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'హెడ్' నుంచి ఏఎస్ఐగా పదోన్నతి

సిద్దిపేటఅర్బన్/బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఎం.ఎ బాకీ కి ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు గురువారం ఆయన సీపీ శివకుమార్‌ను కలిశారు. బాకీ భుజంపై చిహ్నాన్ని అలంకరించి సీపీ అభినందించారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ సైదులు, బెజ్జంకి ఎస్ఐ అభిలాష్‌లు పాల్గొన్నారు.



సీపీతో ఏఎస్సై, తదితరులు

అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీపీ

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని కస్తూరిపల్లి, సికింద్లాపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

మంద కృష్ణను వెంటనే విడుదల చేయాలి

చేర్యాల(సిద్దిపేట): మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలంటూ గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జీ లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ కోరుతూ ప్రభుత్వం ఎక్కడ అనుమతి ఇస్తే అక్కడే ఉపవాస దీక్ష చేస్తానన్న మంద కృష్ణను అరెస్ట్ చేయడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శనం వెంకన్న, నాయకులు బాలనర్సయ్య, యాదగిరి, రవీందర్, సనవాల ప్రసాద్, దండు నర్సింహులు, ఐలయ్య, నవజీవన్, తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట అర్బన్: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసిన మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, హరిబాబు, ఆంజనేయులు, నాయకులు అభినందనలు తెలిపారు.

ఇంటర్వ్యూ



వినీల
అంశం: సంక్షేమ పథకాలు
జిల్లా కార్మిక శాఖ అధికారిణి

సిద్దిపేటరూరల్:

సాక్షి: ప్రభుత్వం కార్మికుల సంక్షేమం దలి ద్వారా ఏఏ రంగాల వారికి ప్రవేశపెడుతుంది?

అధికారిణి: ప్రభుత్వం అన్ని రంగాలకు భవన, ఇతర కార్మికుల సంక్షేమంకోసం పూర్తి స్థాయిలో పథకాలను అమలు పరుస్తుంది.

సాక్షి: కార్మిక నమోదు విధానం ఎలా?

అధికారిణి: కార్మికుడిగా నమోదు చేసుకోవాలంటే నేరుగా గాని, వారు పనిచేస్తున్న కంపెనీ యజమానులు గాని ప్రతీ సంవత్సరం డిసెంబరు 31 వరకు కార్మికుని పేరుతో 7రూ. చెల్లించి పేరును కార్మికశాఖలో నమోదు చేసుకోవచ్చు.

సాక్షి: ఏఏ రకాల పథకాలు అమలు పరుస్తుంది?

అధికారిణి: స్కాలర్‌షిప్‌లు, వృత్తివిద్యాకోర్సులు, కుమార్తె పెళ్లికానుక, వైద్య, అత్యవసర, దహన సంస్కరణ ఖర్చులు

సాక్షి: ఇప్పటివరకు ఎంత మంది కార్మికులకు నష్టపరిహారం అందించారు?

అధికారిణి: జిల్లా ఏర్పడినప్పటినుంచి మొత్తంగా అన్ని పథకాల నుంచి సుమారు 1 కోటి రూపాయల వరకు ఆన్‌లైన్ ద్వారా బాధితులకు చేరింది.

సాక్షి: ఏదైనా ప్రమాదం జరిగిన అనంతరం వారికి ఎన్ని రోజులకు నష్టపరిహారం అందుతుంది?

అధికారిణి: సంక్షేమ పథకం ద్వారా నష్టపరిహారం పొందుటకు అర్హత ఉన్న వారికి 90 రోజుల లేదా అంతకంటే ముందే వారికి ఆన్‌లైన్ ద్వారా వారి అకౌంటులోకి జమ అవుతాయి.

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, B (x_2, y_2) and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x,y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB\Rightarrow\frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow$ 4AP = 3PB $\Rightarrow\frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore(5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\frac{\frac{x}{2}+x+1}{2}=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$

$\Rightarrow$ 3x+2 = 20 $\Rightarrow$ x = 6

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

$\Rightarrow$ 3y–5 = –8 $\Rightarrow$ 3y = –8+5 $\Rightarrow$ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

$$\text{i.e. }(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$$

$$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

$$\text{i.e. }\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$$

$$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$$

$\Rightarrow p=15-8=7$ ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$$=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC

$$\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

$$\text{i.e. }2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow2=\frac{3-5}{x-2}\Rightarrow2=\frac{-2}{x-2}$$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$

$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$

$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)



'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్ఎస్,
పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
   1) అనెలిడ
   2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
   4) ఆర్థ్రోపొడ
2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
   1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
   3) అనెలిడ 4) పొరిఫెర
3. ద్విపార్శ్వ సౌష్ఠవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
   1) గుండ్రటి పురుగులు
   2) బద్దె పురుగులు 3) వానపాములు
   4) కీటకాలు
4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) హెకెల్ 2) విట్టేకర్
   3) కోప్‌లాండ్ 4) లిన్నియస్
5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
   1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
   3) ఫంజై 4) మొనీరా
6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
   1) ఫంజై 2) మొనీరా
   3) ప్రొటిస్టా 4) ప్లాంటే
7. 'ద్వినామీకరణం'లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
   1) ప్రజాతి 2) జాతి
   3) ఉపజాతి 4) కుటుంబం
8. 'జాతి' అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) లిన్నియస్ 2) హెకెల్
   3) జాన్‌రే 4) హుకర్
9. పరాషరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
   1) ఆయుర్వేద గుణం
   2) పుష్ప లక్షణం 3) ఆవాసం
   4) ఏదీకాదు
10. వర్గీకరణ అంతస్తుల్లో పెద్దది ఏది?
    1) రాజ్యం 2) వర్గం
    3) కుటుంబం 4) రంగం
11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
    1) ప్రొటిస్టా 2) ఫంజై
    3) మొనీరా 4) ప్లాంటే
12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
    1) ప్రొటిస్టా 2) మొనీరా
    3) మెటాఫైటా 4) మెటాజోవా
13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
    1) మొనీరా 2) ప్రొటిస్టా
    3) ఫంజై 4) ఎనిమేలియా
14. ఫంజై రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
    1) అన్నీ బహుకణ జీవులు
    2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
    3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
    4) పైవన్నీ సరైనవే
15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
    1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ
    3) అనెలిడ 4) పొరిఫెరా
16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
    1) ఇఖైనోడర్మట
    2) మొలస్కా 3) అనెలిడ
    4) ఆర్థ్రోపొడ
17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
    1) అనెలిడ 2) మొలస్కా
    3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట
18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
    1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
    3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ
19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
    1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
    3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి
20. 'ద్వినామీకరణం'ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
    1) 1856 2) 1758
    3) 1859 4) 1885
21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
    1) లూయిస్ పాశ్చర్
    2) ఆంటోనీ వాన్ లీవెన్ హుక్
    3) ఆచార్య మహేశ్వరి
    4) టి.ఎస్. వెంకట్రామన్
22. 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్' అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
    1) నాగ్‌పూర్ 2) పుణె
    3) లక్నో 4) కటక్
23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
    1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
    3) విలియమ్ హార్వే
    4) ఆంటోనీ వాన్ లీవెన్ హుక్
24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
    1) జంతు భౌగోళిక శాస్త్రం
    2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
    3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ
25. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ' అని ఎవరిని పేర్కొంటారు?
    1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
    3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ
26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
    1) ధనుర్వాతం
    2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
    4) టైఫాయిడ్
27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
    1) బాక్టీరియల్ 2) వైరల్
    3) 1, 2 4) ఫంగల్
28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
    ఎ) మలేరియా బి) బోదకాలు
    సి) డెంగ్యూ డి) మెదడువాపు
    1) ఎ, బి 2) ఎ, సి, డి
    3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
    1) అతి శీతల 2) అతి ఉష్ణ
    3) సాధారణ 4) 1, 2
30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
    1) కలరా బాక్టీరియా
    2) క్షయ బాక్టీరియా
    3) అల్సర్ బాక్టీరియా
    4) ప్లేగు బాక్టీరియా
31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
    1) విల్కిన్సన్, మేయర్
    2) ఫ్లోరీ, చైన్ 3) హార్వే, ఫలాడే
    4) మాల్పిజీ, హార్వే
32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
    1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
    2) శరీర ధర్మ శాస్త్రం
    3) అణుజీవ శాస్త్రం
    4) జీవరసాయన శాస్త్రం
33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
    2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
    3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
    4) IARI, IISR
34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    ఎ) NIN(National Institute of Nutrition)
    బి) NIO(National Institute of Oceanography)
    సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
    డి) NIV(National Institute of Virology)
    1) ఎ, డి 2) బి, సి
    3) బి, డి 4) ఎ, సి
35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
    1) కుటుంబం 2) ప్రజాతి
    3) జాతి 4) తరగతి
36. కింది వాటిలో 'జాతి'కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
    1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
    2) గతిశీలమైంది 3) స్థిరమైంది
    4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం
37. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
    c) ఎల్లాప్రగడ సుబ్బారావు
    d) జోనస్ సాల్క్
    ఆవిష్కరణ
    i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
    iii) పోలియో వ్యాక్సిన్
    iv) మశూచి వ్యాక్సిన్
    1) a-ii, b-iii, c-iv, d-i
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
38. కేంద్రకాన్ని 'సైటో బ్లాస్ట్' అంటారని ఊహించిన వారెవరు?
    1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
    3) గాల్జీ 4) అరిస్టాటిల్
39. 'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?
    1) నెహెమియా గ్రూ
    2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
    4) స్టీఫెన్ హేల్స్
40. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) సర్ రొనాల్డ్ రాస్
    b) వాట్సన్, క్రిక్
    c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
    d) హరగోవింద్ ఖొరానా
    నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
    i) 1902 ii) 1968
    iii) 1945 iv) 1962
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
41. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) డార్విన్
    b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
    d) రుడాల్ఫ్ విర్కోవ్
    గ్రంథం
    i) అమ్నిస్ సెల్యులా డే సెల్యులే
    ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
    iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
    iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-ii, b-iii, c-iv, d-i
    4) a-iii, b-ii, c-i, d-iv
42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
    1) కేన్సర్ 2) టైఫాయిడ్
    3) పోలియో 4) డెంగ్యూ
43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
    1) ఇంధనాలు
    2) ఎముకలు 3) పాదముద్రలు
    4) శిలాజాలు
44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
    1) పంచానన్ మహేశ్వరి
    2) టి.ఎస్. వెంకట్రామన్
    3) బీర్బల్ సహానీ
    4) ఎం.ఎస్. స్వామినాథన్
45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
    1) రుడాల్ఫ్ విర్కోవ్
    2) థియోడర్ ష్వాన్
    3) లీవెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్
46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
    1) ప్రొటిస్టా 2) మొనీరా
    3) ప్లాంటే 4) ఫంజై
47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
    1) మమ్మేలియా
    2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
    4) నెమటోడ
48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
    1) సర్ రోనాల్డ్ రాస్
    2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
    4) ఆంటోనీ వాన్ లీవెన్ హుక్
49. 'మున్‌జెల్లి' ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
    1) పొరిఫెర 2) టినోఫొర
    3) ఇఖైనోడర్మట 4) నెమటోడ
50. 'స్లైమ్‌మోల్డ్స్' ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
    1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
    3) ఫంజై 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2O)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదార్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు-వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

వసతులు అంతంతే..!

ఎంపీ సమీక్ష నిర్వహించి నేటికీ నెల ఐదు రోజులవుతోంది. ఇచ్చిన హామీల్లో ఒక్క పని మాత్రమే జరిగింది. ఎంపీ సమీక్ష తర్వాత ఐదారు రోజులకు కొండపోచమ్మ ఆలయంలో నెలకొన్న పారిశుద్ధ్యం సమస్యను పరిష్కరించారు. వ్యాపారస్తులకు చెత్త బుట్టలు అందించారు. మిగతా పనులు ముందుకు సాగడం లేదు. జాతరకు 10 రోజులు మాత్రమే గడువు ఉంది.




కొండపోచమ్మ వద్ద పర్యటిస్తున్న ఎంపీ(ఫైల్)


ఆవరణలోని చెత్తాచెదారం

- కొండపోచమ్మ జాతర సమీపిస్తున్నా.. పూర్తికాని పనులు
- ఎంపీ హామీలను పట్టించుకోని అధికారులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్ మండలం తిగుల్‌నర్సాపూర్ సమీపంలోని కొండపోచమ్మ ఆలయం తెలంగాణలోనే ప్రసిద్ధి చెందింది. ఏటా జనవరిలో భోగి నుంచి ఉగాది వరకు మూడు నెలల పాటు జాతర నిర్వహిస్తారు. జాతరకు లక్షలాది మంది భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటారు. మల్లన్న ఆలయం వద్ద ఉన్న వసతులు కొండపోచమ్మ దగ్గర లేవు.

కొండపోచమ్మపై చిన్నచూపు..

కొండపోచమ్మ ఆలయాభివృద్ధిపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోంది. గత ప్రభుత్వాల కాలంలో కూడా ఇదే పరిస్థితి ఉండేది. తెలంగాణ రాగానే సీఎం కేసీఆర్ దేవాలయాభివృద్ధికి పెద్దపీట వేశారు. సుమారు అన్ని ఆలయాలకు నిధులు కేటాయించారు. ఇటీవల ప్రభుత్వం మండలంలోని వర్ధరాజ్‌పూర్ అలయాభివృద్ధి రూ.కోటి, తిగుల్ గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయాభివృద్ధికి రూ. 30 లక్షలు మంజూరు చేసింది. కొండపోచమ్మ ఆలయం అభివృద్ధికి నయాపైసా కేటాయించలేదని గ్రామస్తులు, భక్తులు చెప్పుతున్నారు. మల్లన్న ఆదాయం కోట్లతో ఉంటే కొండపోచమ్మ ఆదాయం మాత్రం లక్షల్లోనే ఉంటోంది. కొండపోచమ్మ ఆలయానికి గుంటభూమి లేదు. గుడి స్థలం, 23 సత్రాలు, ఐదు దుకాణాల స్థలం మాత్రమే దేవాలయానివి.

ఎంపీ హామీల అమలేవీ..?

గతేడాది నవంబర్ 26వ తేదీన కొండపోచమ్మ ఆలయం పాలకమండలి ఏర్పాటైంది. ప్రమాణ స్వీకరానికి రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. కొండపోచమ్మ ఆలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని స్థానికులు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఆలయాభివృద్ధి కృషి చెస్తానని మంత్రి హామీ ఇచ్చారు. వారంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆలయాభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. డిసెంబర్ 1న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి కొండపోచమ్మ ఆలయాభివృద్ధిపై మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. జాతర సమీపిస్తున్నా... కొండపోచమ్మ ఆలయం వద్ద సమస్యలు మాత్రం ఎప్పటిలాగే దర్శనమిస్తున్నాయి.

సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు..

- తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలి.
- మహిళల కోసం 8 చోట్ల మరుగుదొడ్లు నిర్మించాలి.
- ఆరు చోట్ల వాటర్ ట్యాంకులు నిర్మించాలి.
- రెండు చోట్ల డంపింగ్‌యార్డులు నిర్మించాలి.
- చెత్త సేకరణకు ట్రాక్టర్ సమకూర్చాలి.
- గుడి ఎదుట డివైడర్ నిర్మించాలి. బటర్‌ఫ్లై లైట్లు బిగించాలి.
- చెరువును సుందరీకరించాలి.

బియ్యం నిల్వ గోదాములు ప్రారంభం


గోదాములను ప్రారంభిస్తున్న డీఎస్‌ఓ

దుబ్బాక టౌన్: దుబ్బాక మార్కెట్‌యార్డులో కొత్తగా 10 వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల బియ్యం నిల్వ గోదాములను గురువారం జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ పండిన బియ్యం అక్కడే వినియోగించాలనే ఆలోచనతో ప్రభుత్వం కొత్తగా స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేస్తోందన్నారు. 10 వేల మెట్రిక్ టన్నుల గోదాముల్లో 1,500 లారీల బియ్యం నిల్వ చేసుకోవచ్చన్నారు. క్వింటాల్‌కు రూ.2 చొప్పున నెలకు రూ.2 లక్షల కిరాయి మార్కెట్ కమిటీకి వస్తుందన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డీఎం రవీందర్, ఏఎంసీ చైర్మన్ గుండెల్లి ఎల్లారెడ్డి, వైస్ చైర్మన్ నారాగౌడ్, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియోషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, చింత రాజు, నల్ల శ్రీనివాస్, విశ్వం, కృష్ణమూర్తి, జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మంద లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రసవాల సంఖ్య పెంచుతాం

ఆసుపత్రిని సందర్శించిన డీసీహెచ్ నరసింహం


మాట్లాడుతున్న డీసీహెచ్ నరసింహం

చేర్యాల(సిద్దిపేట): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచుతామని, ఆ దిశగా ఆసుపత్రిలో మరిన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా హెల్త్ కోఆర్డినేటర్ నరసింహం అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రావుతో కలిసి ఆయన సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, వసతులపై ఆరా తీశారు. రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఇన్‌చార్జి వైద్యుడు సుమన్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు విద్యార్థిని ఎంపిక


అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన మనస్వినిరెడ్డితో ఉపాధ్యాయులు

గజ్వేల్: జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేటలో నిర్వహించిన సబ్‌జూనియర్ 300, 600 మీటర్ల పరుగుపందెంలో గజ్వేల్ నగర పంచాయతీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్(సీబీఎస్ఈ) పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థిని మనస్వినిరెడ్డి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ నెల 8, 9వ తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొననుంది. మనస్వినిరెడ్డిని పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, ప్రిన్సిపాల్ ఏపీపీ బాలాజీరావు, పీఈటీ రమేష్ అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వేదా ఇంటర్నేషినల్ విద్యార్థులు

కొండపాక(గజ్వేల్): మండల కేంద్రమైన కొండపాకలోని వేదా ఇంటర్నేషినల్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు హర్షిత్‌బాబు, సాయిచంద్, యశత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జోసఫ్ కిరణ్ తెలిపారు. సిద్దిపేటలో అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. అండర్–14 బాలుర విభాగంలో 5వ తరగతికి చెందిన హర్షిత్‌బాబు గెలుపొంది మొదటి బహుమతి, 6వ తరగతికి చెందిన యశ్వంత్ ద్వితీయ బహుమతి సాధించారు. అండర్–14 విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో 8వ తరగతికి చెందిన సాయిచంద్ ద్వితీయ బహుమతిని సాధించాడు. వీరందరూ హైదరాబాద్‌లోని గచ్చిబౌలీలో ఈ నెలాఖరున నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. మేనేజర్ మాధవీలత, పీఈటీలు కరుణాకర్, రమేష్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే జైలుకే..

డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు


రేషన్ షాపును తనిఖీ చేస్తున్న డీఎస్‌ఓ

గజ్వేల్‌రూరల్: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ దుకాణాల నుంచి సరఫరా చేస్తున్న బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే జైలుకు పంపిస్తామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని పిడిచెడ్ గ్రామంలో ఓ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బయోమెట్రిక్ ద్వారా ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యం పంపిణీని పరిశీలించారు. ప్రతి నెల 15వ తేదీలోగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేషన్ దుకాణాల తనిఖీ

దుబ్బాక : దుబ్బాక పట్టణంలోని రేషన్ దుకాణాలను డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు గురువారం తనిఖీ చేశారు. ప్రతి నెలా 15వ తేదీ వరకు తప్పకుండా దుకాణాలు తెరవాలన్నారు. కార్యక్రమంలో డీఎం రవీందర్ తదితరులున్నారు.

కన్నులపండువగా రంగనాథస్వామి కల్యాణం


రంగనాథస్వామి కల్యాణం దృశ్యం

నంగునూరు(సిద్దిపేట): ధనుర్మాసం దేవతలకు పరమ పవిత్ర మాసమని పూజారి చిలకమర్మి వేంకట నర్సింహాచార్యులు భక్తులకు ఉపదేశించారు. పాలమాకులలోని వేంకటేశ్వరాలయంలో గురువారం గోధా రంగనాథస్వామి కల్యాణం కన్నులపండువగా జరిగింది. సిద్దిపేటలోని వికాస తరంగిణి ఆధ్వర్యంలో గ్రామంలో ఊరేగించారు. అనంతరం వెంకటేశ్వరాలయ దాతృత్వ సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి జన్మంచ చిత్తారిశర్మ, హరినాథచార్యులు, వికాస తరంగిని భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

కవులకు రాష్ట్రస్థాయి పూలె అవార్డులు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్‌కు చెందిన కవులు నాదమునుల రామారావు, వడ్డేపల్లి మల్లేశంను సావిత్రీబాయి పూలె రాష్ట్రస్థాయి అవార్డులు వరించాయి. తెలుగు వెలుగు, జాగృతి కళా సమితిని స్థాపించి సాహిత్య రంగానికి కృషి చేస్తున్న ఇద్దరు కవులను వరంగల్ సావిత్రీబాయి పూలె సంక్షేమ సంఘం గుర్తించింది. అవార్డులు అందించి సత్కరించారు. బుధవారం హన్మకొండలో ఏర్పాటు చేసి 4వ వార్షికోత్సవ సమావేశంలో 187 మందికి అవార్డులతో సత్కరించారు. ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. సాహిత్య ప్రియులు పోరండ్ల సత్యనారాయణ, ప్రతిభ భారతి, రాజ్‌కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మురుగుతో అవస్థలు

- చాలా కాలనీల్లో రోడ్డు ప్రక్కనే మురికి కాలువలు
- దోమలతో ప్రజలకు ఇబ్బందులు
- వర్షాలు పడితే గందరగోళమే



మైత్రివనంలో రోడ్డు పై ప్రవహిస్తున్న మురుగు నీరు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ అయినప్పటికి పట్టణంలో పలుకాలనీలో మురికి కాలువలు మాత్రం అలగే ఉన్నాయి. సిద్దిపేట పట్టణంలో ఇప్పటికీ చాలా నూతన వీధులలో మురికి నీరు పోవుటకు సరైనటువంటి చర్యలు తీసుకొవడం లేదు. సిద్దిపేట జిల్లా కేంద్రం అయినప్పటి నుంచి పట్టణంలో అనేక నూతన కాలనీలు వెలిశాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రం అవటం వలన పట్టణ వైశాల్యం పెరుగుతుంది. పట్టణంలో నూతన కాలనీలు వెలుస్తున్నాయి. ఇప్పటికీ పట్టణంలో ఉన్నటువంటి కాలనీలలో కూడా మురికి నీటి వ్యవస్థ బాగులేదని ప్రజలు వాపోతున్నారు. సిద్దిపేటలో కొన్ని కాలనీల్లో రోడ్డు పక్కల నుంచి మురికి నీరు పారుతుంది. మురికినీరు ప్రవహిస్తున్నటు వంటి దారుల వెంట ప్రయాణించాలంటే ప్రజలకు తలకు మించిన భారంగా తయారయింది. కోన్ని వీధులలో దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేటికి ఇవే తిప్పలు తప్పడం లేదు. జిల్లా కేంద్రమయిన పట్టణంలో పలు వీధులలో ప్రజలకు ముఖ్య జీవానాడీగా మట్టి రోడ్లే ఉన్నాయి. ముఖ్యంగా పట్టణంలోని కల్వకుంట కాలనీ, కేసీ ఆర్‌నగర్, కుషాల్‌నగర్, మణికంఠనగర్, హౌజింగ్‌బోర్డ్, మైత్రీవనం, కార్తికేయకాలనీ, అంబేద్కర్ కాలనీలలో ప్రజలు అత్యధిక సంఖ్యలో నివసిస్తున్నారు, అక్కడ చిన్నపాటి చేతి పరిశ్రమలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ ఈ కాలనీలలో పలు వీధులలో మురిగునీరు రోడ్డు పక్కనే నిలువడం వలన ప్రజలు నానా తిప్పలు పడుతున్నారు. మైత్రీవనంలోని పలు వీధుల్లో గృహాల నుంచి మురికినీరు నేరుగా మట్టి రోడ్డు పైకి రావడంతో రోడ్లు దెబ్బతింటున్నాయి. వర్షకాలం వచ్చిందంటే చాలు ఈ కాలనీవాసుల అవస్థలు అన్ని ఇన్నికావు. కొన్ని సందర్భాల్లో చిన్నారులు ఆటలు అడుకోవటానికి వెళ్లి మురికి కాలువలోకి దిగటం వలన అనారోగ్యలకు గురవుతున్నారు. మరికొన్ని కాలనీలలో రహదారులు ఇరుకుగా ఉండటం వలన మురికి కాలువలు చిన్నగా ఉండటం మురికి నీరు రోడ్డు పైకి వస్తుంది. దీంతో బాటసరులు, ద్విచక్ర వాహానదారులు ఆదారి వెంట వెళ్లినపుడు వారిపై చీమ్ముతుంది. కావునా అధికారులు పట్టణంలో ఉన్నటువంటి మురికి కాలువలను పెద్దగా నిర్మించటం వలన ప్రయోజనం కల్గుతుందని పలు కాలనీల ప్రజలు వాపోతున్నారు.



హౌజింగ్‌బోర్డ్ కాలనీలో మురుగు నీటి కాలువలు

మురికి నీరు రోడ్డు పైకి రాకుండా చుడాలి.



నేను గత 10 సంవత్సరాలుగా ఈ వీధిలోనే ఉంటున్నాను. రోడ్డుపైకి మురుగు కాలువలో నుంచి నీరు వస్తుంది. దీంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. రోడ్డుపై చాలా మంది చిన్నారులు, మహిళలు నడుస్తూ వెళుతుంటారు, దీంతో వారు మురికి నీటిని దాటుతూ వెళ్లాల్సి ఉంటుంది. మురికి నీరు రోడ్లపై ప్రవహించటం వలన, దారి వెంట వెళుతున్న వాహానలతో అనేక గుంతలు ఎర్పడుతున్నాయి. కావున అధికారులు స్పందించగలరు.

– పర్శరాములు, హౌజింగ్‌బోర్డు కాలనీ

టీఆర్ఎస్ నాయకుడి ఇంటి ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న కనకరాజు కుటుంబం

సిద్దిపేటరూరల్: పుల్లూరు గ్రామానికి చెందిన కుటుంబం రాఘవాపూర్ గ్రామంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకుడైన గ్యార యాదగిరి ఇంటి ముందు ధర్నా చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కనకరాజు కథనం ప్రకారం జెడ్పీటీసీ గ్యార వజ్రమ్మ భర్త యాదగిరి గతంలో నా నుంచి కారును అద్దెకు తీసుకొని నడుపుతుండగా కొండపాక మండలం దుద్దెడ శివారు వద్ద ప్రమాదానికి గురై ధ్వంసమయింది. దానికి రూ.75 వేలు నష్ట పరిహారంగా చెల్లిస్తానని, ఇతర వ్యవహారాలను చూసుకుంటానని చెప్పాడు. 2సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ డబ్బులు ఇవ్వలేదని కనకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. నా డబ్బులు అడగగా యాదగిరి నాకు సంబంధం లేదని చెప్పడంతోనే ధర్నాకు పూనుకున్నానని అన్నారు. ఈ ఘటన మీద యాదగిరిని వివరణ కోరగా తాను 2 సంవత్సరాల క్రితమే రూ.75000 ఇచ్చానని, కారుతో నాకు ఎలాంటి సంబంధం లేనట్లుగా వారు రాతపూర్వకంగా అంగీకార పత్రాన్ని రాసి ఇచ్చారని అన్నారు. మళ్లీ ఇప్పుడు నా ఇంటి వద్దకు వచ్చి డబ్బులు డిమాండు చేయడం సరి కాదన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన

చేర్యాల(సిద్దిపేట): దీర్ఘకాలిక వ్యాధులపై కొమురవెల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రంగు లావణ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ అప్పాయమ్మ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులపై ప్రజలు అవగాన కలిగి ఉండాలన్నారు. క్యాంప్‌లో 102 మంది పాల్గొనగా 6గురికి షుగర్, 4గురికి బీపీ ఉన్నట్లు నిర్ధారించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ(లెప్రసీ) రవి, పీహెచ్‌సీ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, ఎఎన్ఎంలు సుహాసిని, రాజారితిక, రోజారాణి, గీత, కరుణ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

24 గంటల కరెంట్ వద్దు



సిద్దిపేటకమాన్: ప్రభుత్వం రైతాంగానికి 24గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం వల్ల అవసరం లేకున్న నీటిని వినియోగించడం వల్ల భూగర్భ జల మట్టం తగ్గి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి 24గంటల కరెంటును రద్దు చేసి 8గంటల కరెంటును ఇవ్వడం వలన రైతులకూ ఉపయోగకరంగా ఉంటుంది.

–బట్ట చంద్రయ్య. మగ్దుంపూర్



బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థలో ఉంది. భవనం పై పెచ్చులూడి పడుతూ ప్రమాదకరంగా ఉంది. విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి జంకుంతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతు చేపించాలి.

–పంపినవారు: క్రాంతి కిరణ్, బెజ్జంకి

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

న్యూస్ బాక్స్

డివిజన్ ఎస్సీ సెల్ కన్వీనర్‌గా పంగ సాయి



నియామకపత్రం అందిస్తున్న నాయకులు

సిద్దిపేటటౌన్: సిద్దిపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్‌గా సిద్దిపేటకు చెందిన పంగ సాయి నియామకం అయ్యారు. గురువారం సిద్దిపేటలో ఈ మేరకు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గాలెక్క నర్సింహులు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి యాదగిరితో కలిసి నర్సింహులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు జంగిటి శ్రీనివాస్, మిట్టపల్లి గణేష్, చెలికాని యాదగిరి, శివకుమార్ ఉన్నారు.

కళాశాలపై చర్యలు తీసుకోవాలి

చేర్యాల(సిద్దిపేట): మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు కటకం అమరేందర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ జూనియర్ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్ తీసుకుని అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన మెమోలు, టీసీలు ఇవ్వకుండా అనుబంధమున్న డిగ్రీ కళాశాలల్లో చేరాలంటూ ఒత్తిడి చేస్తున్నారన్నారు. వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీకాంత్, ధనుంజయ్, ప్రశాంత్, శివ,భాను, రితిష్, ప్రశాంత్, పరమేష్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

12

మన సిద్దిపేట

సాక్షి సిద్దిపేట

శుక్రవారం I జనవరి I 5 I 2018

వెండితెర



సిద్దిపేటలో..

హలో
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

ఎంసీఏ
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

2 కంట్రీస్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఎంసీఏ
సీతారామాంజనేయ

ఆరోగ్యమే..మహాభాగ్యం..



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. కాలంలో వస్తున్న మార్పులు, బిజీబిజీ జీవిత ప్రయాణంలో ఆరోగ్యంపై ప్రజల దృష్టి సారించలేకపోతుండడంతో అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. సాంకేతికత వైపు దూసుకెళ్తున్న క్రమంలో సిద్దిపేట పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లతో మార్నింగ్‌వాకర్స్ వ్యాయామం చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు.

– ఫొటో: సాక్షి,స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

గ్రామాల అభివృద్ధికి మంత్రి కృషి

నంగునూరు(సిద్దిపేట): నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి నీటిపారుదల శాఖా మంత్రి హరీశ్‌రావు దృష్టి సారించారని ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం కొండంరాజ్‌పల్లిలో గ్రామపంచాయతీ, సామూహిక ఫంక్షన్‌హాల్ భవనాలకు శంకుస్థాపన చేశారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనాలకు నిధులు మంజూరు చేయాలని త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ సారయ్య, సర్పంచ్ తుంగ కనకయ్య, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నర్సింహులుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు సోమిరెడ్డి, రమేశ్‌గౌడ్, రైతుసంఘం మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు మాధవరెడ్డి, బ్రహ్మచారి, తిరుపతి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రం, నాగయ్య పాల్గొన్నారు.

సంఘ బాధ్యునికి సన్మానం

సిద్దిపేట ఎడ్యుకేషన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్స్ సంఘానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితుడైన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లెక్చరర్ సుధాకర్‌రెడ్డిని గురువారం కళాశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పరకాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల నుంచి సంఘ బాధ్యుడిగా సుధాకర్‌రెడ్డి రాష్ట్రస్థాయిలో ఉండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం, లెక్చరర్లు విజయభాస్కర్, సత్యనారాయణ, రఘురాజు, గంగాధర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న లెక్చరర్లు

విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకై వినతి



వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలంటూ గురువారం ఇంచార్జీ ఏడీఈ సత్తయ్యకు గ్రామ ఉపసర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

డీవైఎఫ్‌వై ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

చేర్యాల(సిద్దిపేట): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని నాగపురి గ్రామంలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్‌వై ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 7వ తేదీ నుంచి క్రికెట్, వాలీబాల్, క్యారమ్, చెస్, పోటీలు నిర్వహిస్తున్నామని క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఎం.శ్రీశైలం 9849069056, కర్ణాకర్ 8500390321లను సంప్రదించాలిందిగా కోరారు.

గ్రామసభ బహిష్కరణ

నంగునూరు(సిద్దిపేట): గ్రామసభకు ఎంపీటీసీ రాకపోవడంతో బుధవారం బద్దిపడగలో నిర్వహించిన సభను గ్రామస్తులు బహిష్కరించారు. ఉదయం సభ ప్రారంభం కాగానే గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామ అవసరాలు, సమస్యలపై నిర్వహించిన సభకు ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీనర్సమ్మ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఆమె వచ్చేంత వరకు సభను జరగనివ్వమని తీర్మాణం చేసి గ్రామసభను బహిష్కరించారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ

బెజ్జంకి(సిద్దిపేట): పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను బెజ్జంకి ఎంఆర్‌సీ కార్యాలయంలో గురువారం ఎంఈఓ పావని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్షుడు బాలయ్య, బుచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, శారద, కవిత, రత్నప్రభ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి

సిద్దిపేటజోన్: సిద్దిపేట మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపాల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. గురువారం సిద్దిపేట మున్సిపాల్‌లోని 22వ వార్డులో కౌన్సిలర్లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని ఇంటింటా చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి ఇవ్వాలని సూచించారు. అదే విధంగా వార్డులలో నెలకొన్న నీటి, సానిటేషన్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ లక్ష్మణ్, ఎస్సై సత్యనారాయణ, ఏఈ రంజిత్, హెచ్‌ఏ బాల ఏలం, సిబ్బంది పాల్గొన్నారు.



పర్యటిస్తున్న చైర్మన్ రాజనర్సు, అధికారుల దృశ్యం

బ్యాంక్ అధికారుల చొరవ అభినందనీయం

నంగునూరు(సిద్దిపేట): యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంక్ అధికారులు ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయమని ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆంధ్రబ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం మైసంపల్లిలో ఉచిత శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంక్‌ల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు రుణాలు అందించడమే కాకుండా యువకులు తమ కాళ్లపై తాము నిలబడేందుకు చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సారయ్య, సర్పంచ్ రాజెల్లయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'హెడ్' నుంచి ఏఎస్‌ఐగా పదోన్నతి

సిద్దిపేటఅర్బన్/బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఎం.ఎ బాకీ కి ఏఎస్‌ఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు గురువారం ఆయన సీపీ శివకుమార్‌ను కలిశారు. బాకీ భుజంపై చిహ్నాన్ని అలంకరించి సీపీ అభినందించారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ సైదులు, బెజ్జంకి ఎస్ఐ అభిలాష్‌లు పాల్గొన్నారు.



సీపీతో ఏఎస్సై, తదితరులు

అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీపీ

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని కస్తూరిపల్లి, సికింద్లాపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

మంద కృష్ణను వెంటనే విడుదల చేయాలి

చేర్యాల(సిద్దిపేట): మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలంటూ గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జీ లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ కోరుతూ ప్రభుత్వం ఎక్కడ అనుమతి ఇస్తే అక్కడే ఉపవాస దీక్ష చేస్తానన్న మంద కృష్ణను అరెస్ట్ చేయడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శనం వెంకన్న, నాయకులు బాలనర్సయ్య, యాదగిరి, రవీందర్, సనవాల ప్రసాద్, దండు నర్సింహులు, ఐలయ్య, నవజీవన్, తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట అర్బన్: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసిన మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, హరిబాబు, ఆంజనేయులు, నాయకులు అభినందనలు తెలిపారు.

ఇంటర్వ్యూ

వినీల

అంశం: సంక్షేమ పథకాలు

జిల్లా కార్మిక శాఖ అధికారిణి



సిద్దిపేటరూరల్:

సాక్షి: ప్రభుత్వం కార్మికుల సంక్షేమమండలి ద్వారా ఏఏ రంగాల వారికి ప్రవేశపెడుతుంది?

అధికారిణి: ప్రభుత్వం అన్ని రంగాలకు భవన, ఇతర కార్మికుల సంక్షేమంకోసం పూర్తి స్థాయిలో పథకాలను అమలు పరుస్తుంది.

సాక్షి: కార్మిక నమోదు విధానం ఎలా?

అధికారిణి: కార్మికుడిగా నమోదు చేసుకోవాలంటే నేరుగా గాని, వారు పనిచేస్తున్న కంపెనీ యజమానులు గాని ప్రతీ సంవత్సరం డిసెంబరు 31 వరకు కార్మికుని పేరుతో 7రూ. చెల్లించి పేరును కార్మికశాఖలో నమోదు చేసుకోవచ్చు.

సాక్షి: ఏఏ రకాల పథకాలు అమలు పరుస్తుంది?

అధికారిణి: స్కాలర్‌షిప్‌లు, వృత్తివిద్యాకోర్సులు, కుమార్తె పెళ్లికానుక, వైద్య, అత్యవసర, దహన సంస్కరణ ఖర్చులు

సాక్షి: ఇప్పటివరకు ఎంత మంది కార్మికులకు నష్టపరిహారం అందించారు?

అధికారిణి: జిల్లా ఏర్పడినప్పటినుంచి మొత్తంగా అన్ని పథకాల నుంచి సుమారు 1 కోటి రూపాయల వరకు ఆన్‌లైన్ ద్వారా బాధితులకు చేరింది.

సాక్షి: ఏదైనా ప్రమాదం జరిగిన అనంతరం వారికి ఎన్ని రోజులకు నష్టపరిహారం అందుతుంది?

అధికారిణి: సంక్షేమ పథకం ద్వారా నష్టపరిహారం పొందుటకు అర్హత ఉన్న వారికి 90 రోజులు లేదా అంతకంటే ముందే వారికి ఆన్‌లైన్ ద్వారా వారి అకౌంటులోకి జమ అవుతాయి.

విద్యాలయం.. విజ్ఞాన నిలయం

- ఆదర్శంగా రూపుదిద్దుకుంటున్న రాంసాగర్ ఉన్నత పాఠశాల
- వినూత్న బోధనలకు సిబ్బంది కృషి

రాయపోలు(దుబ్బాక): మండలంలోని రాంసాగర్ ఉన్నత పాఠశాల బోధనలో వినూత్న ఒరవడి పాటిస్తూ పలువురిని ఆకర్షిస్తుంది. ప్రభుత్వ బడులపై ఉన్న ఆపవాదును ఈ పాఠశాల చెరిపేసిందనేలా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దుతూ పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలా కృషి చేస్తున్నారు. బోధనకు తోడు పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ మొక్కలను సంరక్షించేలా కృషి చేస్తున్నారు.

రాయపోలు మండలం రాంసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 250 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడితో పాటు 8 మంది ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తారు. వీరితో పాటు తాత్కాలిక పీఈటీ, కంప్యూటర్ ఆపరేటర్లు విధులు నిర్వహిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు వినూత్న రీతిలో బోధిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల డిజిటల్ తరగతులను ప్రారంభించింది. కానీ ఈ పాఠశాలలో అంతకు ముందు నుంచే ప్రొజెక్టర్, మనటీవీ తరగతులను విద్యార్థులకు వీక్షింపజేస్తున్నారు. అలాగే భౌతిక, రసాయన, జీవశాస్త్ర పాఠ్యాంశాలను సాధారణంగా కాకుండా ప్రతి పాఠ్యాంశానికి ప్రయోగాల ద్వారా వివరించడం ఇక్కడ ప్రత్యేకగా చెప్పుచోవచ్చు. పాఠశాల స్థాయిలోనే



10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



రాంసాగర్ ఉన్నత పాఠశాల

ప్రయోగశాల ద్వారా విద్యార్థులకు బోధిస్తుండడంతో వారు చక్కగా అర్థం చేసుకోగలుగుతున్నారు.

గోడలు.. వైజ్ఞానిక జాడలు..

సాధారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో గోడలు ఖాళీగా దర్శనమిస్తాయి. కానీ రాంసాగర్ ఉన్నత పాఠశాలలోని గోడలు విద్యార్థులకు వైజ్ఞానిక జ్ఞానాన్ని పంచుతున్నాయి. ఇక్కడి ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య పాఠశాల గోడలపై పలు అంశాలకు సంబంధించిన వాటిని రాశారు. భారతదేశ చరిత్ర, తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ, ఉద్యమ నేపథ్యం, సైన్స్, గణిత, చరిత్ర, భౌగోళిక అంశాలను గోడలపై రాశారు. ప్రత్యేక నిపుణుని మాదిరిగా చక్కని చేతిరాతతో చూడచక్కగా తీర్చిదిద్దారు. అలాగే ప్రయోగశాలలో పలు భౌతిక, రసాయన, జీవశాస్త్ర చిత్రపటాలను గోడలపై ప్రదర్శించారు. వాటిని విద్యార్థులకు వివరిస్తూ తరగతులు బోధిస్తున్నారు. అలాగే డిజిటల్ తరగతులు నిర్వహించే గదిలోనూ స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రధానులు, రాష్ట్రపతుల చిత్రపటాలను.. వారు పనిచేసిన, జీవించిన కాలాన్ని వివరిస్తూ ఏర్పాటు చేశారు.

పచ్చధనంపై శ్రద్ధ..

పాఠశాలకు సువిశాలమైన 6 ఎకరాల స్థలం ఉంది. దీంట్లో ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. కాగా మిగతా స్థలంలో విద్యార్థులకు ఆటస్థలం ఏర్పాటు చేశారు. దీంతో పాటు పాఠశాల ముందట పచ్చని మొక్కలు నాటి వాటిని రక్షిస్తున్నారు. పాఠశాల సిబ్బంది చొరవ తీసుకుని దాతల సహకారంతో మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేయించారు. నిత్యం విద్యార్థులతో నీరుపట్టించి మొక్కలను సంరక్షించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. మిగతా స్థలంలోనూ ఇటీవల తెలంగాణకు హరితహారం పథకంలో మొక్కలు నాటించారు.

సమష్టి కృషితో..



సిబ్బందితో సమన్వయం.. సమష్టి కృషితో పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు యత్నిస్తున్నాం. విద్యార్థులను చదువుతో పాటు సామాజిక బాధ్యతలపైనా అవగాహన కల్పిస్తూ తీర్చిదిద్దుతున్నాం. మంచి ఫలితాల సాధనకు నిత్యం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. పాఠశాలను పచ్చగా ఉంచేందుకు కృషిచేస్తున్నాం.

– సత్తయ్య, ప్రధానోపాధ్యాయుడు, రాంసాగర్

ఆదర్శంగా పాఠశాల..



రాంసాగర్ ఉన్నత పాఠశాల పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది. పాఠశాలలో చక్కని బోధన పద్ధతులను అవలంభించడంతో పాటు విద్యార్థులకు పచ్చధనం, పారిశుద్ధ్యం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో పాలుపంచుకుంటున్నాను. మొక్కలను పెంచి వాటిని సంరక్షిస్తున్నాం.– స్వామిగౌడ్, సీఆర్పీ



తొగుట(దుబ్బాక): మండల పరిధిలోని కాన్గల్, గుడికందుల గ్రామాల మధ్యన ఏళ్ల క్రితం నిర్మించిన రోడ్డుపై కంకర తేలి నడవలేని పరిస్థితి నెలకొంది. నిత్యం రెండు గ్రామాల ప్రజలు ఇదే రోడ్డు మార్గంలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్తుంటారు. దీనిపై నడిచేందుకు పశువులు సైతం ఇబ్బందులు పడుతున్నాయి. ప్రభుత్వం స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

న్యూస్ బాక్స్

మంత్రికి శుభాకాంక్షలు



మిరుదొడ్డి(దుబ్బాక): రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంట బాపురెడ్డి గురువారం పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని జలసౌధలో ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సహకారంతో మంత్రిని మర్యాద పూర్వకంగా ఆయన కలిశారు. మిరుదొడ్డి మండల అభివృద్ధి కొరకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు చైర్మన్ బాపురెడ్డి వెల్లడించారు.

ముత్యంరెడ్డి 'ఆప్యాయత పలకరింపు'



మిరుదొడ్డి(దుబ్బాక): మాజీమంత్రి చెరుకు ముత్యంరెడ్డి మండల పరిధిలోని చెప్యాల గ్రామ పంచాయతీ మదిర గ్రామం లింగుపల్లిలో గురువారం 'ఆప్యాయత పలకరింపు' కార్యక్రమం నిర్వహించారు. గ్రామాన్ని సందర్శించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు అమలు తీరును గ్రామస్తులను అయన అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకి చేరడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నేరండ్ల భూమాగౌడ్, మండల కాంగ్రెస్ నాయకుడు కిష్టయ్య పాల్గొన్నారు.

సత్ఫలితాల సాధనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు యాదగిరి

మిరుదొడ్డి(దుబ్బాక): పదోతరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి సత్ఫలితాలు సాధించడానికి తల్లిదండ్రులు కృషి చేయాల్సిన అవసరం ఉందని మండల పరిధిలోని జంగపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సందిరి యాదగిరి అన్నారు. గురువారం పాఠశాలలో పోషకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పది విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా పరీక్షలు రాయడానికి ప్రత్యేక తరగతుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందుకు విద్యార్థులను చదివించడానికి తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ నర్సింగరావు, పాఠశాల ఉపాధ్యాయులు నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుముఖేశ్వర్‌రెడ్డి, ముక్తేశ్వరి, చంద్రం, దశరథం పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



తొగుట(దుబ్బాక): మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి యువకుల ఇబ్బందులు తొలగించాలి. మండలం నుంచి రోజు సుమారు రెండు వందల మంది విద్యార్థులు సిద్దిపేట, గజ్వేల్ పట్టణాలకు వెళ్తుంటారు. వారికి సమయానికి బస్సు సౌకర్యంలేక ఆటోల్లో వెళ్లాల్సి వస్తోంది. డిగ్రీ కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో పేద కుటుంబాల ఆడపిల్లల చదువులు ఇంటర్‌తోనే చదువు ఆపేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తొగుట మండల కేంద్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కళాశాలను ప్రారంభించాలి.

–అనిల్‌రెడ్డి, పెద్దమాసాన్‌పల్లి

12
మన దుబ్బాక
సాక్షి సిద్దిపేట
శుక్రవారం | జనవరి | 5 | 2018

వెండితెర



దుబ్బాక:హలో (శ్రీనివాస)–11.00,2.00,6.009.00
గజ్వేల్:MCA (సంతోష్) – 11.00,2.00,6.009.00
గజ్వేల్:హలో (యాదగిరి)–11.00,2.00,6.009.00

న్యూస్ బాక్స్

పరిశుభ్రత పాటించాలి

మిరుదొడ్డి(దుబ్బాక): ఇంటింటా మరుగుదొడ్ల నిర్మించుకుని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఐకేపీ ఏపీఎం కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని చెప్యాల గ్రామ పంచాయతీ మదిర గ్రామం లింగుపల్లిలో మరుగుదొడ్ల నిర్మాణంపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఇన్‌చార్జి ఏపీఓ కొండల్‌రెడ్డి, సీసీ వైకుంఠం ఉన్నారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామ పంచాయతీ మదిర గ్రామం ఆరెపల్లి ప్రాథమిక పాఠశాలను విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకుడు యం. రాజయ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పరిసరాలను, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, రికార్డులను పరిశీలించారు. విద్యాబోధనపై విద్యార్థుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ జోగు ప్రభుదాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు కృషి

దుబ్బాక: గుంతలమయంగా మారిన దుబ్బాక మండలం బొప్పాపూర్–లచ్చపేట ఎక్స్‌రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని టీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పర్శబాలలింగం అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గుంతల మాయంగా మారిన రోడ్డుపై పాదచారులు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా ఉండేదని, విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించారన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే రోడ్డు మరమ్మతులకు రూ.18.50 కోట్లు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ప్రత్యేక పూజలు

దుబ్బాకరూరల్: దుబ్బాక నగర పంచాయతీ పరిధి చేర్వాపూర్‌లోని శ్రీఅనంతమహాలక్ష్మి పద్మనాభస్వామి దేవాలయంలో ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పట్టణంలోని వైశ్యభవన్ లో అన్నదానం నిర్వహిస్తారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారు.

'కాకతీయ' పనుల పరిశీలన

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలో పెద్ద చెరువులో మిషన్ కాకతీయ కింద నిర్వహిస్తున్న పనులను క్వాలిటీ కంట్రోలర్ అధికారి శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు తోట దుర్గారెడ్డి, సత్తు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సుందరంగా రామసముద్రం

- చెరువు అభివృద్ధికి ముందుకొచ్చిన అంతరిక్ష్ ఏవియేషన్
- రాష్ట్రంలోనే పర్యాటక కేంద్రంగా రామసముద్రం
- ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి



చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక టౌన్: రాష్ట్రంలోనే మంచి పర్యాటక కేంద్రంగా దుబ్బాక రామసముద్రం చెరువును అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల సహకారంతో కృషి చేస్తానని రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటి చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష్ ఏవియేషన్ సంస్థ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రామసముద్రం చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రామసముద్రం చెరువు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాడన్నారు. సీఎంకు అత్యంత ఇష్టమైన రామసముద్రంను అత్యంత సుందరంగా తీర్చిదిద్ది కానుకగా ఇస్తామన్నారు. రామసముద్రం అభివృద్ధికి దాతలు అంతరిక్ష్ ఏవియేషన్ ప్రతినిధులు డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ పురుషోత్తంరెడ్డి సైతం ముందుకు రావడం చాలా సంతోషకరమన్నారు. వీరి సహకారంతో మల్టీ గేమింగ్ సిస్టం, అడ్వంచర్ గేమ్, బేకింగ్, ఇరువైపులా గ్రీనరీ ఏర్పాటుతో పాటు చెరువులో వాటర్ స్కూటర్, స్పీడ్ బోట్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. చెరువు కట్ట చివరన రూ.50 లక్షలతో పైలాన్ ఏర్పాటు చేస్తామన్నారు. రూ 10 కోట్లతో చెరువును అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇంకా ఎన్ని నిధులు ఖర్చు అయిన సరే రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, నాయకులు ఆస స్వామి, రొట్టె రమేశ్, పర్స కృష్ణ, తునికి లింగం, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మంద లక్ష్మారెడ్డి ఉన్నారు.

'డబుల్' ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే..

భూంపల్లి(దుబ్బాక): దుబ్బాక మండలంలోని పోతారెడ్డిపేటలో గురువారం నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్ల పనులను ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి పరిశీలించారు.కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతికృష్ణ, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం ఘనత కేసీఆర్‌దే



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ గౌతమీ

దుబ్బాకరూరల్: వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్న ఘనత సీఎం కేసీర్‌కే దక్కుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు ఎల్పుల గౌతమీ అన్నారు. గురువారం దుబ్బాక మండలం రామక్కపేట బాలికల వసతి గృహంలో భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేస్తుందన్నారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తుందన్నారు. విద్యార్థులకు భోజనం అందిచడంలో కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడితే సహించేది లేదన్నారు. సీఎం కేసీఆర్ పాలన బంగారు తెలంగాణకు బాటలు వేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, ఎంపీడీఓ లక్ష్మణారావు ఉన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

భూంపల్లి(దుబ్బాక): సావిత్రిబాయి పూలే జయంతిని పరస్కరించుకొని గురువారం భూంపల్లిలో ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఆసియా ఖండంలో మహిళలకు చదువు కావాలని కొట్లాడి తాను నేర్చుకొని మిగతా మహిళలకు చదువు నేర్పిన భారత దేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు అని భారత నాస్తిక సమాజం రాష్ట్ర నాయకులు రాకేశ్ అన్నారు. సావిత్రి భాయి పూలే సమాజ సేవతో పాటు సంఘ సంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో గొర్రె శ్రీను, నీల శ్రీను మ్యాజిక్ చేసి అలరించారు. పాఠశాల పిల్లలు , ఉపాధ్యాయులు గ్రామ మాజీ ఎంపీటీసీ బోయ శ్రీను, మాస్ అధ్యక్షుడు రామకృష్ణ , అశోక్ తదితరులు ఉన్నారు.

చిట్టాపూర్‌లో వైద్యశిబిరం



భూంపల్లి(దుబ్బాక): 30 ఏంళ్లు పైబడిన ప్రజలకు అసంక్రమిత వ్యాధుల నివారణ కోసం దుబ్బాక మండలంలోని చిట్టాపూర్‌లో గురువారం భూంపల్లి పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ప్రజలకు బీపీ, షుగర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భిణులకు రొమ్ము క్యాన్సర్, కంటి శుక్లాలు, గుండె, లివర్ సంబంధిత వ్యాధులను గుర్తించి, పరీక్షల నిమిత్తం సిద్ధిపేట, హైదరాబాద్ పంపేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్‌ఈఓ వెంకటయ్య , హెచ్ఎస్ క్రిస్టియాన రోజెట్టి అన్నారు. ఈ వైద్యశిబిరాన్ని చిట్టాపూర్ సర్పంచ్ పోతనక రాజయ్య ప్రారంభించారు. 2 రోజుల పాటు జరిగే వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, ప్రమీలతో పాటు 13 మంది సిబ్బంది పాల్గొన్నారు.

దుంపలపల్లిలో వైద్యశిబిరం

దుబ్బాక: దుబ్బాక నగరపంచాయతీ పరిధిలోని దుంపలపల్లిలో గురువారం దుబ్బాక సర్కార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 30 ఏళ్లు పైబడిన వారికి వివిధ రకాల వైద్యపరీక్షలు చేపట్టారు. సుమారు 300 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి తీవ్రతను బట్టి మెరుగైన వైద్యం అందించేందుకు పంపిస్తామని వైద్యులు తెలిపారు. ఈ శిబిరాన్ని కమిషనర్ నర్సయ్య పరిశీలించారు.

హరితహారం మొక్కల పరిశీలన



రాయపోలు(దుబ్బాక): తెలంగాణకు హరిత హారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను అటవీ శాఖాధికారులు పరిశీలించారు. అసిస్టెంట్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సత్యనారాయణతో పాటు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సభ్యులు శ్రీజ, డీఆర్డీఓ ఏగొండస్వామి తదితరుల బృందం రాయపోలు మండలం అనాజీపూర్, కొత్తపల్లి, రాయపోలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మొక్కలను ఎలా సంరక్షిస్తున్నారో ఆరా తీశారు. వారితో పాటు మండల ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

ఇంటర్వ్యూ



భూదవ్వ
అంశం :గ్రామాభివృద్ధి
సర్పంచ్, వరదరాజుపల్లి

తొగుట(దుబ్బాక):

సాక్షి: గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి?
సర్పంచ్: రెండు వందల కుటుంబాలు ఉన్నాయి.
సాక్షి: గ్రామ జనాభా ఎంత?
సర్పంచ్: 831 మంది అందులో మహిళలు 381, పురుషులు 450 మంది ఉన్నారు.
సాక్షి: హరితహారంలో ఎన్ని మొక్కలు నాటారు?
సర్పంచ్:సుమారు 5000 మొక్కలు నాటి సంరక్షిస్తున్నాం.
సాక్షి: మిషన్ భగీరథలో ఇంటింటికీనల్లాకనెక్షన్లుఇ చ్చారా?
సర్పంచ్:ఇంటింటికీ గోదావరి కనెక్షన్లు ఇచ్చాం. ప్రతిరోజు గ్రామంలో రెండువందల కుటుంబాలకు గోదావరి నీటిని సరఫరా చేస్తున్నాం.
సాక్షి: గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్నారా?
సర్పంచ్:గ్రామస్తులందరూ స్వచ్ఛందంగా మరుగుదొడ్లు నిర్మించుకున్నారు.
సాక్షి:గ్రామంలో అభివృద్ధి పనులు ఎలా కొనసాగుతున్నాయి?
సర్పంచ్:సీఎం కేసీఆర్ రూ 25 లక్షల నిధులు మంజూరు చేశారు. వీటితో వాడవాడలా మురుగుకాల్వలునిర్మిస్తున్నాం.



ములుగు(గజ్వేల్): మండలంలోని నర్సంపల్లి, అలియాబాద్ గ్రామాలకు వెళ్లే తారురోడ్డుపై పలుచోట్ల ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. రోడ్డుపై ఏర్పడిన గుంతలతో ద్విచక్ర వాహనదారులు ఎప్పుడు ఏ ప్రమాదానికి లోనవుతారో తెలియని దుస్థితి. అధికారులు స్పందించి గుంతలు పూడ్చే చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

కోతుల బెడద.. రైతుకు దడ

- రోజురోజుకు మితిమీరుతున్న వానరాల ఆగడాలు
- కట్టడి చేయడంలో అధికారులు, పాలకులు విఫలం
- గ్రామస్తులను గాయపరుస్తున్న కోతులు
- బెంబేలెత్తుతున్న జనం



ఇంటి పైకప్పను ధ్వంసం చేస్తున్న కోతులు

కొండపాక (గజ్వేల్): మండలంలో కోతుల బెడదతో రైతులు పరేషాన్ అవుతున్నారు. కట్టడి చేయాల్సిన అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా చేతికొచ్చిన పంటలను పాడు చేస్తున్నాయి. అంతేగాకుండా గ్రామస్తులను గాయపరుస్తున్నాయి. ఇళ్లలో చొరబడి అందినకాడికి ఎత్తుకెళ్తున్నాయి. వానరాలు పెంకుటిళ్లపై చేరి పెంకులను ఉడబీకుతున్నాయి. వందల సంఖ్యలో కోతుల గుంపులు గుంపులుగా తిరుగుతూ గ్రామస్తులను బెంబేలెత్తిస్తున్నాయి.


బెంబేలెత్తుతున్న జనం..

మండలంలోని మర్పడ్గ, రాంపల్లి, సిర్సనగండ్ల, జప్తి నాచారం, కొండపాక, దమ్మక్కపల్లి, మంగోల్, దుద్దెడ, బందారం, లకుడారం గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకు ఆగడాలు ఎక్కువై పోతున్నాయి. ఇంట్లో చంటిపిల్లలను వదిలి పనులకు వెళ్లాలంటే ఎక్కడ కోతులు పిల్లలపై దాడులు చేస్తాయోనని భయాందోళనకు గురవుతున్నామంటూ తల్లిదండ్రులు వాపోతున్నారు.అంతేగాకుండా రబీ సీజన్‌లో వరినాటు కోసం పోసుకున్న నారుమడులు పాడు చేస్తుండడంతో రైతులకు ఎమి చేయాలో పాలుపోని పరిస్థితి. దీంతో రైతులు వరిసాగు చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఆరుతడి పంటలైన బిర్నీస్, పొద్దుతిరుగుడు, వేరుశనగ పంటలతో పాటు కూరగాయల తోటలైన టమాటా, బీరకాయ, క్యాబేజీ పంటలు తింటూ చెట్లను విరగ్గొడుతున్నాయంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.పలుమార్లు సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కోతుల బెడద నుంచి కాపాడేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.



పంట పొలాల వద్ద సంచరిస్తున్న కోతుల గుంపు

నారుమడులను పాడు చేస్తున్నాయి..



కోతుల బెడద నుంచి నారుమడులు కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతుతున్నాం. తెల్లవారుజాము నుంచే నారుమడుల వద్దకు కోతుల గుంపులు గుంపులుగా వస్తున్నాయి. ఈ సమయంలో చలికి పొలం వద్దకు వెళ్లలేక పోతున్నాం.

–గూడెపు భూపతిరెడ్డి, రైతు

కోతుల బెడద నుంచి రక్షించాలి...



మా పూర్వీకులు పెంకుటిళ్లు నిర్మించారు.అందులోనే నివాసం ఉండేవాళ్లు.ఈ ఇళ్లు ఇప్పటి ఇళ్ల గోడల కంటే బలంగా ఉన్నాయి. అందుకే పూర్వీకుల నుంచి వస్తున్న పెంకుటింట్లో నివాసం ఉంటున్నాం. కానీ కోతులు పెంకుటిళ్లపై చేరి పైకప్పులను పాడు చేస్తున్నాయి. దీంతో వర్షాకాలంలో ఉరుస్తుండటంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కోతుల బెడదనుంచి అధికారులు రక్షించాలి.

–చిటుకుల గోపాల్‌రెడ్డి, గ్రామస్తుడు

న్యూస్ బాక్స్

మంత్రిని కలసిన గంగాపూర్ గ్రామస్తులు



ములుగు(గజ్వేల్): మర్కూక్ మండలంలోని గంగాపూర్ గ్రామస్తులు గురువారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావును కలిశారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి చెందిన 4 ఎకరాల భూమిని కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని దీనికి దేవాలయం పేరిట ఆ భూమిని రికార్డుల్లో చేర్పించాలని వారు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఇందుకు అప్పటికప్పుడే స్పందించిన మంత్రి ఫోన్‌లో అధికారులతో మాట్లాడటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ముంపు గ్రామాలను పరిశీలించిన ఆర్డీఓ



ములుగు (గజ్వేల్): కొండపోచమ్మ ప్రాజెక్ట్ కింద ముంపునకు గురయ్యే మండలంలోని మామిడ్యాల, బహిలంపూర్, తానెదార్‌పల్లిల్లో కుటుంబాల వివరాలను సేకరించేందుకు అధికారులు చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని గురువారం గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కుటుంబాల వారిగా వివరాలు నమోదు చేసే విధానాన్ని అధికారులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వే నిర్వహించే అధికారులకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ముంపుకు గురయ్యే గ్రామాల్లోని కుటుంబాలకు ప్రభుత్వం అందించే పరిహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ నాగమణి, గజ్వేల్ ఎంపీడీఓ దామోదర్ రెడ్డి, నాయకులు భూపాల్‌రెడ్డి, సత్తయ్య, క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

అసైన్డ్ పట్టాదారులకు చెక్కుల పంపిణీ

- భూ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు
- ముట్రాజ్‌పల్లిలో ఇళ్ల నిర్మాణానికి చర్యలు
- రూ.6 లక్షల చొప్పున బాధితులకు పరిహారం

గజ్వేల్: మల్లన్నసాగర్ ప్రాజెక్టు భూనిర్వాసితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ పరిధిలోని ముట్రాజ్‌పల్లిలో సర్వే నంబర్ 326, 331లలోని 310ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు సేకరించారు. ఇందులో భాగంగా గురువారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో భూములు కోల్పోతున్న అసైన్డ్ పట్టాదారులకు తహసీల్దార్ నిర్మల, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ వైస్‌చైర్మన్ దుంబాల అరుణాభూపాల్‌రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మల మాట్లాడుతూ మల్లన్నసాగర్ ముంపు బాధితులకు పునరావసం కల్పించేందుకు ముట్రాజ్‌పల్లిలో ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం భూమిని అందిస్తున్న అసైన్డ్ పట్టాదారులకు ఎకరాకు రూ. 6లక్షల చొప్పున ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందన్నారు. ఇప్పటి వరకు 78మంది అసైన్డ్ పట్టాదారుల నుంచి భూమిని సేకరించగా... వారిలో 20 మందికి చెక్కులు పంపిణీ చేశామన్నారు. మిగతా వారికి సైతం పరిహారం చెక్కులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ అశోక్, రైతులు పాల్గొన్నారు.



రైతులకు పరిహారం చెక్కులు అందజేస్తున్న నాయకులు

లోకల్ వాయిస్

చెట్టు పన్ను రద్దు చేయాలి



జగదేవ్‌పూర్(గజ్వేల్): మాది తిమ్మాపూర్ గ్రామం. పేరు మల్లేశంగౌడ్. వృత్తి గౌడ వృత్తి. చాలా ఏళ్ల సంది తాటి ,ఈత చెట్లతోనే ఉపాధి పొందుతున్నాం. ప్రతి ఏడాది చెట్టుకు పన్ను చెల్లించడం జరుగుతుంది. ప్రస్తుతం మంత్రి పద్మారావు సారు చెట్టు పన్ను రద్దు చేస్తామని చెప్పడం ఆనందంగా ఉంది. వెంటనే అమలు చేయాలి.

–మల్లేశంగౌడ్, తిమ్మాపూర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



వెండితెర



గజ్వేల్:హలో
(యాదగిరి)-11.00,2.00,6.009.00
గజ్వేల్:MCA (సంతోష్) -
11.00,2.00,6.009.00
దుబ్బాక:హలో
(శ్రీనివాస)-11.00,2.00,6.009.00

న్యూస్ బాక్స్

లకుడారం పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ



కొండపాక(గజ్వేల్): మండలంలోని లకుడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ విజయలక్ష్మి గురువారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యా బోధన తీరును పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాజిరెడ్డి మొక్కల పెంపకం కోసం ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

అందరి సహకారంతోనే 'స్వచ్ఛ'గ్రామాలు



గజ్వేల్‌రూరల్: అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పంచాయతీ కార్యదర్శి సంతోష్‌రెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని గ్రామంలో 'గ్రామజ్యోతి' కమిటీ సభ్యులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా దిలాల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని 'స్వచ్ఛ' గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండ భూదవ్వ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బైక్‌లు ఇలా.. లోనికి వెళ్లేదెలా?

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండల కార్యాలయానికి వచ్చే అధికారులు తమ వాహనాలను దారికి అడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో వచ్చిపోయే ప్రజలకు, ఇతర అధికారులకు ఇబ్బందిగా మారుతోంది. బైక్‌లు దారికి అడ్డంగా పెట్టినా పట్టించుకునేవారే లేరు. ఇకనైనా అధికారులు స్పందించి బైక్‌లను ఓచోట పెట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అహ్మదీపూర్‌లో వైద్యశిబిరం



అహ్మదీపూర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం

గజ్వేల్‌రూరల్: మండల పరిధిలోని అహ్మదీపూర్‌లో ఎన్‌సీడీ(నాన్ కమ్యూనికబుల్ డిజీస్) వైద్యశిబిరం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో అహ్మదీపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు లింగారెడ్డి మాట్లాడుతూ ఎన్‌సీడీ (ఒకరి నుంచి మరొకరికి వ్యాపించని వ్యాధులు) శిబిరంలో భాగంగా గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, గుండె నొప్పి, క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వహిస్తామని, జబ్బులు ఉన్నట్లు తేలితే సంబంధిత రోగులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. చికిత్స అవసరమున్న వారికి ప్రతి నెల 104 ద్వారా మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పీహెచ్‌సీలో పరిధిలో ఎన్‌సీడీ క్యాంపులను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే గ్రామాల్లో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల్లో ఈ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాదాసు శ్రీనివాస్, రమేశ్‌గౌడ్, అహ్మద్, నిజాం, ఏఎన్‌ఎంలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్‌కు మంటలు

పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు

గజ్వేల్‌రూరల్: గ్యాస్ సిలిండర్‌కు మంటలు అంటుకొని ఓ ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్న సంఘటన మండల పరిధిలోని దిలాల్‌పూర్‌లో గురువారం ఉదయం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మద్ది కిష్టారెడ్డి భార్య వనజ మేము నివాసముంటున్న పెంకుటింట్లో ఉదయం సమయంలో వంట చేసేందుకు గ్యాస్ స్టౌవ్‌ను వెలిగించగా... ఇండేన్ గ్యాస్ సిలిండర్‌కు ఉన్న రెగ్యులేటర్ వద్ద మంటలు వ్యాపించాయి. మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ అదుపు కాకపోవడంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పెంకుటిళ్లు లోని వంటగది పైభాగం ధ్వంసమైంది. ఇంట్లోని వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, టీవీ కాలిపోయాయి ఈ ప్రమాదంలో సుమారు లక్షన్నరకుపైగా ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు అధికారులు విచారణ చేపట్టారు.



మంటలు అంటుకున్న సిలిండర్

కాంగ్రెస్ విమర్శలు మానాలి



మాట్లాడుతున్న రంగారెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ అర్థం లేని ఆరోపణలు చేస్తోందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు పుట్టగతులుండవని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండా రంగారెడ్డి అన్నారు. గురువారం జగదేవ్‌పూర్‌లోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల కోసం సీఎం చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ ఓర్వలేక పోతుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 9 గంటల కరెంట్ ఇవ్వలేదని, ప్రస్తుతం రైతుల కోసం సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. 24 గంటలు కరెంట్ ఇవ్వడంతో గ్రామాల్లో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. కసమావేశంలో సర్పంచ్ కరుణాకర్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కనకయ్య, ఎంపీపీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య, వార్డు సభ్యులు రాము, ఆంజనేయులుగౌడ్, టీఆర్ఎస్ నాయకులు కృష్ణ, సంతోష్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కొండపాక (గజ్వేల్): సంపూర్ణ గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ రాజగిరి రమాదేవి అన్నారు. మండల పరిధిలోని సిర్సనగండ్లలో గురువారం బీసీ కాలనీలో సీసీ రోడ్డు పనులను టీఆర్ఎస్ అధ్యక్షుడు గూడెపు భూపతిరెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ క్రమంలో సీసీ రోడ్డు, మురుగు కాల్వ నిర్మాణాల పనులకు ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరు చేన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామాధ్యక్షుడు భూపతిరెడ్డి, పీఆర్ఏఈ లింగారెడ్డి వార్డు సభ్యులు చెంది మల్లికార్జున్, నాయకులు తాటిపాముల భూమాగౌడ్, మేడోజు రాములు, చిటుకుల గోపాల్‌రెడ్డి, కనుకరాజు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



జగదేవ్‌పూర్(గజ్వేల్): టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు అలేటి సంతోష్‌రెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం హైదరాబాద్‌లోని మంత్రి హరీశ్‌రావు, ఉప సభాపతి పద్మారెడ్డిల చేతులమీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంత్రి క్యాలెండర్‌ను చూసి బాగుందని సంతోష్‌రెడ్డిని మెచ్చుకున్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాంచంద్రం, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండా రంగారెడ్డి, దేవి రవీందర్ పాల్గొన్నారు.

అంగడికిష్టాపూర్ అభివృద్ధిపై గ్రామసభ



జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని అంగడికిష్టాపూర్‌లో గురువారం అభివృద్ధి పనులపై గ్రామస్తులకు గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ రాములుగౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి తమ లక్ష్యమన్నారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు అవుతున్నారన్నారు. మరిన్ని నిధులు మంజూరు చేస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అభివృద్ధి పనుల కోసం ప్రణాళిక తయారు చేశామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి స్వప్న, ఉపాధ్యాయులు ఓంకార్, గ్రామస్తులు కొండల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ





ఉదయ్‌భాస్కర్

అంశం : పది ప్రత్యేక తరగతులు

ఎంఈఓ

జగదేవ్‌పూర్(గజ్వేల్):

సాక్షి: పది ఫలితాల కోసం ఏఏ చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు: మండలంలోని పాఠశాలల్లో వందశాతం ఫలితాల కోసం నిరంతరం కృషి చేస్తున్నా. ఇప్పటికే పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నాం.

సాక్షి: ప్రత్యేక తరగతులు రెండో పూట కొనసాగుతున్నాయా..?

జవాబు: గతేడాది అక్టోబర్ నుంచి ఉదయం మాత్రమే ప్రత్యేక తరగతులు ప్రారంభించాం. అయితే నూతన సంవత్సరం నుంచి విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఉదయం, సాయంత్రం రెండు పూటలు నిర్వహిస్తున్నాం.

సాక్షి: పది విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సందర్భంగా స్నాక్స్ అందిస్తున్నారా..?

జవాబు: ప్రతి విద్యార్థికి తప్పకుండా స్నాక్స్ అందిస్తున్నాం. ప్రతిరోజు ఒక్కో సబ్జెక్ట్‌పై తరగతులు నిర్వహిస్తున్నాం. సబ్జెక్టు చెప్పిన వెంటనే నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభగుర్తించి తగి న చర్యలు తీసుకుంటున్నాం.

సాక్షి: సీ గ్రేడ్ విద్యార్థులను గుర్తించి వారిని ఏ గ్రేడ్‌లోకి తీసుకురావడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు: తరగతుల్లో వెనుకబడిన సీ గ్రేడ్ విద్యార్థులను గుర్తించి వారికి అర్థమయ్యేలా విద్యను అందించడం జరుగుతుంది. అధికారుల ఆదేశాల మేరకు చదువులో వెనుకబడిన 50 మంది సీ గ్రేడ్ పిల్లలను గుర్తించాం. 40 రోజులపాటు వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాం.

అదుపుతప్పితే గుంతలోకే..



హుస్నాబాద్‌రూరల్: పట్టణంలోని కోర్టు చౌరస్తా వద్ద రోడ్డు పక్కన పైప్‌లైన్ కోసం తీసిన గోతిని పూడ్చివేయక పోవడంతో ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి గుంతను త్వరగా పూడ్చి వేయాలని వాహనదారులు కోరుతున్నారు.


వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9490977500

పరిహారం ఇంకెప్పుడు?

- 2015 రబీలో అకాల వర్షాలకు 3200 ఎకరాల్లో పంట నష్టం
- రెండు విడతలుగా పరిహారం అందించిన ప్రభుత్వం
- ఏడాదిగా మూడో విడత పరిహారం కోసం రైతుల ఎదురు చూపు
- త్వరగా చెల్లించాలని వినతి



అకాల వర్షలకు దెబ్బతిన్న వరి పంట(ఫైల్)

మద్దూరు(హుస్నాబాద్): దాదాపు ఏడాదిన్నర క్రితం కురిసిన అకాల వర్షానికి జరిగిన పంట నష్టానికి నేటికీ పరిహారం అందక రైతులు అవస్థలు చెందుతున్నారు. 2015 ఖరీఫ్‌లో కురిసిన అకాల వర్షాలకు మండలంలో దాదాపు 3200 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఈ మేరకు అధికారులు ప్రభుత్వానికి నివేదికలు అందించారు. స్పందించిన ప్రభుత్వం ఎకరాకు రూ. 6 వేలు అందించడానికి నిర్ణయించింది. కానీ ఇప్పటి వరకు రెండు విడుతలు పరిహారం అందించిన ప్రభుత్వం, ఏడాది నుంచి మూడో విడత పరిహారం విడుదల చేయకుండా జాప్యం చేస్తోంది. దీంతో పరిహారం వస్తుందా?, రాదా? అన్న ఆందోళన రైతులలో నెలకొంది.

ఇంకా 24 శాతం..

మండలంలోని 5197 మంది రైతులకు గాను 4477 మంది రైతులకు దాదాపు రూ. 1. 91 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందించాల్సి ఉంది. ఇందులో మొదటి విడతగా 35.637 శాతం రూ. 68. 22 లక్షలు, రెండవ విడతగా 35.365 శాతం రూ. 67. 70 లక్షలను ప్రభుత్వం విడుదల చేసింది. మిగతా దాదాపు 24 శాతం పరిహారాన్ని ఏడాదిగా అందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూడో విడత పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఎదురు చూస్తున్నాం..



నా ఎకరా భూమికి ఇప్పటికీ రెండు విడుతలుగా రెండు వేయిల చొప్పన మొత్తం రూ. 4 వేలు అందించారు. మూడో విడత పరిహారం ఎప్పుడు ఇస్తరో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మూడో విడత పరిహారం అందించాలె.

–రాపాక నర్సింహ్మలు, రైతు లద్నూర్

ప్రభుత్వం పట్టించుకుంటలేదు..



పంట నష్టపోయిన రైతులకు ఏడాది దాటినా పరిహారం అందించక పోవడం దారుణం. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం రైతులకు పరిహారం విడుదల చేయడంలో వివక్ష చూపుతున్నారు. ఇప్పటికైనా పరిహారం విడుదల చేయాలి.

సుంచు విజేందర్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం..



పంట నష్ట పరిహారం ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి రావల్సి ఉంది. ఇంకా 24 శాతం పరిహారం విడుదల అవ్వాల్సి ఉంది. అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్తా. పరిహారం త్వరగా విడుదల అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

రామకృష్ణ, వ్యవసాయాధికారి, మద్దూరు

న్యూస్ బాక్స్

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

–రాష్ట్ర హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి

కోహెడరూరల్(హుస్నాబాద్): టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని రాష్ట్ర హౌస్‌ఫెడ్ మాజీ చెర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మూడు ఏళ్లు గడుస్తున్నా మండలానికి కనీసం మూడు డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టాలేదని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ నేతలు ప్రజలను మాటల గారడితో మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఉరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండి పడ్డారు. కమిషన్ల కోసమే ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేస్తున్నరని విమర్శించారు.

మట్టి ట్రాక్టర్ల పట్టివేత



తహసీల్దార్ కార్యాలయంలో ఉంచిన ఇసుక ట్రాక్టర్లు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు నుంచి ఇటిక బట్టీలకు అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం రెవెన్యూ అధికారులు పట్టికుకున్నారు. అనుమతులు లేకుండా ఎవరూ మట్టి, ఇసుక రవాణ చేయవద్దని ఆర్ఐ రత్నాకర్‌రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో మట్టి, ఇసుక తీయాలంటే ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు.

భవనాల యజమానులకు నోటీసులు

మద్దూరు(హుస్నాబాద్): గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన మండలంలోని ఎఆర్ గార్డెన్ నిర్వహాకులకు, వల్లంపట్లలోని రామలింగేశ్వర కిసాన్ సేవాకేంద్రం, పెట్రోల్ బంక్ యాజమానులకు నోటీసులు జారీచేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ గురువారం తెలిపారు. లేఅవుట్లకు, వ్యాపార పరమైన నిర్మాణాలకు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు

మళ్లీ మరో స్థలం



నగర పంచాయతీ కార్యాలయ నిర్మాణం కోసం స్థలం పరిశీలిస్తున్న చైర్మన్ సుద్దాల చంద్రయ్య, కౌన్సిలర్లు

హుస్నాబాద్: నగర పంచాయతీ భవన నిర్మాణం కోసం పట్టణంలోని సబ్‌స్టేషన్ పరిధిలో నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య గురువారం స్థలం పరిశీలించారు. పట్టణానికి చెందిన రైతులు మర్యాల ఎల్లారెడ్డి, పిల్లి రాజయ్యతో పాటు మరో ఇద్దరు నగర పంచాయతీ భవన నిర్మాణానికి ఎకరం భూమి ఉచితంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. పట్టణంలో భూ సమస్య ఉన్నందున, దూరం ఉన్నా ఈ స్థలం భవన నిర్మాణానికి అనువైందని చైర్మన్ అభిప్రాయపడ్డారు. స్థలాన్ని వెంటనే చదును చేసి హద్దులు చూపించాలని సదరు దాతలకు సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ కుమారస్వామి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ బొలిశెట్టి సుధాకర్, కౌన్సిలర్లు గాదెపాక రవీందర్, అన్వర్‌పాష, కేడం నారాయణ, ఏఈ రాజేశం పాల్గొన్నారు.

నాలుగేళ్ల క్రితం రూ. 50 లక్షలు మంజూరు..

నాలుగేళ్ల క్రితం కార్యాలయ నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరయ్యాయి. ఇప్పటికే భవన నిర్మాణం కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ, తహసీల్దార్ కార్యాలయం ఆవరణ, మోడల్ స్కూల్‌లో సమీపంలో స్థల పరిశీలన చేసినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. నగర పంచాయతీ కొత్త భవనం ఆఫీస్ రోడ్డులోనే నిర్మించాలని కొందరు కౌన్సిలర్లు పట్టుపట్టారు. చివరకు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ జోక్యం చేసుకొని ప్రస్తుత నగర పంచాయతీ భవనంపైనే నూతన కార్యాలయాన్ని నిర్మించాలని ఆదేశించారు. నిర్మాణం కోసం ఉన్నతాధికారులు డిజైన్ సైతం రూపొందించారు. నిర్మాణం ప్రారంభం అవుతుందన్న తరుణంలో సబ్‌స్టేషన్ సమీపంలో కార్యాలయ నిర్మాణానికి కొందరు దాతలు భూమి ఇవ్వడానికి ముందుకు రావడంతో పాలకవర్గం మళ్లీ మనసు మార్చుకున్నట్లు తెలుస్తోంది.

లోకల్ వాయిస్

వండ్రంగులను ప్రభుత్వం ఆదుకోవాలి



మద్దూరు(హుస్నాబాద్): అన్ని కులస్తులకు చేయుతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వండ్రంగి కులస్తులను మాత్రం పట్టించుకుంటలేదు. ఆధునిక యుగంలో అత్యంత ధ్వంసమైన కుల వృత్తి మాది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వండ్రంగి కులస్తలకు రుణాలు అందించి ఆదుకోవాలి. 50 సంవత్సరాలు నిండిన వడ్రంగి కులస్తులకు ప్రభుత్వం పెన్షన్ అందించి ఆదుకోవాలి.

అన్నోజు శ్రీనివాసాచారి, వడ్రంగి, లద్నూర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

12

మన హుస్నాబాద్

సాక్షి సిద్దిపేట

శుక్రవారం | జనవరి | 5 | 2018



వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
హలో!
(ముల్కనూర్)
అన్నపూర్ణ టాకీస్:
ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి)



భయపెడుతున్న.. 'భగీరథ'..

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కట్కూర్ ఎస్సీ కాలనీలో 20 రోజుల క్రితం మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు కోసం తీసిన కందకాలను పూడ్చక పోవ డంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చిన్న పిల్లలు వాటిలో పడి గాయాల పాలవుతున్నారు. అధికారులు స్పందించి కందకాలను పూడ్చివేయాలిని స్థానికులు కోరుతున్నారు.

Zone Guide

నేడు వైద్య శిబిరాలు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పందిల్ల, అక్కన్నపేట మండలం మల్లంపల్లి, గౌరవె ల్లిలో శుక్రవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయను న్నట్లు ఇన్‌చార్జి వైద్యాధికారి శ్రీనివాస్‌వినీత్ గురు వారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు వైద్య శిబిరా లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వినియోగదారులు హక్కులు తెలుసుకోవాలి



అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థులు

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని గౌరవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురు వారం వినియోగదారుల హక్కుల పరిరక్షణ చైతన్య సదస్సును నిర్వహించారు. సమావేశా నికి ముఖ్యఅతిథిగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ డివిజన్ అధ్యక్షుడు చిట్టి గోపాల్‌రెడ్డి హజరై మాట్లాడారు. ప్రతీ పౌరుడు వినియోగదారుడి హక్కులను తప్ప కుండా తెలుసుకోవాలని సూచించారు. విద్యా ర్థి దశలో హక్కులను తెలుసుకోవడం మంచిద న్నారు. కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదును తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం గంగిశెట్టి మహేందర్, ప్రాథ మిక పాఠశాల హెచ్‌ఎం వెల్లి శ్రీనివాస్, పీఈటీ జంగపల్లి వెంకటనర్సయ్య, రాజు, మహేంద ర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పందిల్లలో ప్రభుత్వ వైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని 30 ఏళ్ల పైబడిన వారందరికీ షుగర్, బీపీ. గుండె జబ్బులు, క్యాన్సర్ తదితర వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. పందిల్లలో 102 మందికి పరీక్షలు చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్ర మంలో సర్పంచ్ మ్యాకల భారతి, ఎంపీటీసీ సభ్యురాలు బొమ్మగాని సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని మల్లంపల్లిలో హుస్నాబాద్ ప్రభుత్వాస్పత్రి వైద్యులు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌కు మంచి స్పందన లభించింది. దాదాపు 210 మందికి వైద్యపరీక్షలు నిర్వ హించి మందులు అందించినట్లు వైద్యులు తెలిపారు. కార్య క్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మాక్యా నారాయణ, సర్పంచ్ గూళ్ల భాగ్య, ఎంపీటీసీ సభ్యుడు రమేశ్, వార్డు సభ్యులు, హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

కోహెడ(హుస్నాబాద్): మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరా నికి స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్యుడు సాయి ప్రసాద్ మాట్లాడుతూ..మొదటి రోజు 520 మందికి వైద్యప రీక్షలు నిర్వహించమన్నారు. మండల వ్యాప్తంగా ఈ నెల 25 వరకు అన్ని గ్రామాల్లో విడతల వారిగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ డీఓ శెట్టి శ్రీనివాస్, హెల్త్ సూపర్ వైజార్లు నరేంద్రనాయక్, శంకరయ్య, సిబ్బంది సమ్మయ్య, యాదలక్ష్మి, సుమతి, మంజుల, అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



కోహెడ: రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

భూ కబ్జాపై తహసీల్దార్ విచారణ



విచారణ చేస్తున్న తహసీల్దార్ శైలజ

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని జాలపల్లికి చెందిన పలువురు రైతులకు తెలియకుండా వారి భూములను వేరే వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్న ఘటనపై తహీసీల్దార్ శైలజ గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేశారు. భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి కాస్తులో రికార్డుల్లో పేరు ఉన్న వ్యక్తులు లేరని గుర్తించారు. బాధితుల వాంగ్మూలాలను తహసీల్దార్ సేక రించారు. హుస్నాబాద్ ఆర్డీవోకు నివేదికను అందించనున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బూర గంగాధర్, ఆర్‌ఐ సంతోశ్, వీఆర్‌ఓ బాల్ చందర్ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ



కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని తంగళ్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఫోర్ సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టంతో కాకుండ ఇష్టంతో చదవలని ఫోర్ సంస్థ అధ్యక్షుడు సంగరెడ్డి సూచించారు. అనంతరం సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్ డిజిటల్ తరగతులను ప్రారంభించారు.

అభివృద్ధిపై గ్రామ సభలు



మీర్జాపూర్‌లో గ్రామ సభ

హుస్నాబాద్‌రూరల్: గ్రామాల అభివృద్ధిపై పోతారం(ఎస్), మీర్జాపూర్‌లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామంలోని మురికి కాల వ్వలు, సీసీ రోడ్లు, తాగునీరు కోసం బోర్లు వేసేందుకు వార్డు సభ్యులు, గ్రామస్తులు తీర్మా నాలు చేశారు. గ్రామస్తులు అందరు అభివృ ద్ధికి సహకరించాలని ఎంపీడీఓ కొత్త అశోక్‌రెడ్డి సూచించారు. గ్రామ సభల్లో సర్పంచ్‌లు అలేటి రాధ, వంగ విజయ, ఎంపీటీసీ సభ్యు రాలు అలేటి అరవింద, కార్యదర్శులు లక్ష్మీ కాంతారావు, తిరుపతి,వార్డు సభ్యులు వీ. లక్ష్మి, మహేందర్ పాల్గొన్నారు.

సాహిత్యంపై అవగాహన అవసరం

హుస్నాబాద్‌రూరల్: విద్యార్థులు సాహిత్యంపై అభిరుచి పెంచుకోవాలని జాగృతి కళాసమితి అధ్యక్షులు వడ్డేపల్లి మల్లేశం సూచించారు. గురువారం మండలంలోని పొట్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా వ్యక్తిత్వ వికాస కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మల్లేశం మాట్లాడుతూ..అనేక మంది మహనీయులు ఎపేద కుటుంబాల నుంచి వచ్చిన వారేనన్నారు. లక్ష్యం ఎంచుకొని కష్టపడి చదువుతే ఉన్నత స్థానాలకు ఎదుగుతామన్నారు. సాహిత్యంపై ఆసక్తి పెంచుకుంటే పఠనాశక్తి పెరుగుతుంద న్నారు. కార్యక్రమంలో దేవరాజు, హెచ్‌ఎం లక్ష్మారెడ్డి, సామా జిక సేవకులు కొండ నర్సింహారెడ్డి, జగదీశ్వర్, నారోజు చంద్రమౌళి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వడ్డేపల్లి మల్లేశం

క్రీడలతో మానసికోల్లాసం

మద్దూరు(హుస్నాబాద్): క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసన్ని పెంచుతాయని ఏఎస్ఐ గోపాల్ రావు అన్నారు. ఈ నెల 12న స్వామి వివేకనంద జయంతిని పుర స్కరించుకొని స్థానిక ఆదర్శ పాఠశాలలో ఏబీవీపీ ఆధ్వ ర్యంలో నిర్వహించనున్న యువక్రాంతి క్రీడలను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు ఏబీవీపీ కార్యకర్తలతో కలిసి వివేకనంద విగ్రహనికి పూల మాలవేసి నివాళులర్పిం చారు. క్రీడకారులకు ప్రోత్సహంగా కానిస్టేబుల్ రాజు రూ. వేయు అందించారు. కార్యక్రమంలో ఏబీవీపీ కన్వీనర్ సోగాల మనోజ్ కుమార్, వైస్ ప్రిన్స్‌పాల్ వెంకన్న, బీజేపీ మండ లాధ్యక్షుడు ఇర్రి రాజిరెడ్డి, వంశీ, బాలనర్సు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

శ్రీనివాస్ వర్మ
అంశం : పంచాయతీల పనితీరు
ఇన్‌చార్జి ఎంపీడీఓ, మద్దూరు



మద్దూరు(హుస్నాబాద్):

ప్రశ్న: మండలంలో మొత్తం ఎన్ని గ్రామ పంచాయతీల్లో నిధులు దుర్వినియోగం చేశారన్న ఫిర్యాదులు వచ్చాయి?

జవాబు: మండలంలోని లద్నూర్, వల్లంపట్ల, కొండపూర్ గ్రామ పంచాయితీల్లో నిధులు దుర్వినియోగం అయినట్లు ఫిర్యాదులు అందాయి.

ప్రశ్న: ఈ విషయంలో విచారణ ఎంతవరకు వచ్చింది?

జవాబు: రెండు గ్రామాల్లో విచారణ చేశాం. పని వత్తిడి వల్ల కొంత ఆలస్యం జరిగింది. రెండు రోజుల్లో నివేదికను డీపీఓకు అందిస్తాం.

ప్రశ్న: హరిత హారంలో బాగంగా మొక్కలను ఎన్ని గ్రామాలకు అందించారు?

జవాబు: మండలంలో 20 గ్రామ పంచాయితీలకు 16,700 మొక్కలను అందించాం.

ప్రశ్న: మొక్కలకు నీటి సరఫరా ఎలా చేస్తున్నారు?

జవాబు: వాటర్ ట్యాంకర్ల ద్వార నీటిని అందిస్తున్నాం.

ప్రశ్న: సిబ్బంది ఆలస్యంగా వస్తున్న విషయం మీ దృష్టికి వచ్చిందా?

జవాబు: కొంత మంది సిబ్బంది కార్యాలయానికి ఆలస్యంగా వస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఈ నెల నుండి లేట్‌గా వచ్చిన వారికి మేమోలు అందిచి చర్యలు తీసుకుంటాం.